1
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. జిల్లాలో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల కార్యక్రమం కొనసాగుతుంది. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ, సైన్స్ అండ్ ఆర్ట్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి కె.శ్రీనివాస్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో వాహ ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు భద్రత నియమాలు పాటించాలని విద్యార్థులకు సూచించారు.

## రూ.100 కోట్లతో ఉపాధి హామీ పనులు : డీఆర్‌డీవో

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

కామారెడ్డి జిల్లాలో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ ద్వారా 100 కోట్ల రూపాయల పనులు పూర్తి చేసినట్టు జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి(డీఆర్డీవో) సురేందర్ తెలిపారు. ఆయన మంగళవారం నాగిరెడ్డిపేట్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లాలో వంద కోట్ల రూపాయల పనులు పూర్తి చేశామన్నారు. ఇందులో 73 కోట్లు కూలీల పనులు, మరో 19 కోట్ల రూపాయలు మెటీరియల్ వర్కులు చేసినట్టు తెలిపారు. గతంలో మాదిరిగా కాకుండా ఈ సంవత్సరం కూలీలకు కేవలం 15 రోజుల్లోనే కూలీలకు పేమెంట్ జరుగుతున్నట్టు స్పష్టంచేశారు. జిల్లాలో లక్ష 10 వేల 903 కుటుంబాలకు 37 లక్షల 97 వేల 903 పని దినాలు కల్పించినట్టు ఆయన తెలిపారు. జిల్లాలో 551 కుటుంబాలు వంద రోజుల పనిదినాలు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. కాగా ప్రస్తుతం గ్రామానికి ఉపయోగ పడే పనులు ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకర్ చారి, ఏపీవో సాయిలు, మండల ప్రత్యేక అధికారి ఏడిప రత్నం పాల్గొన్నారు.

# నకిలీ వైద్యుల ఆటకట్టు

- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా
- 11 మంది నకిలీ వైద్యులు పై టీజీఎంసీ కేసు నమోదు
- డిచ్‌పల్లి పరిధిలో నలుగురి రిమాండ్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

వైద్యం చేయడానికి ఎటువంటి అర్హత లేకుండా క్లినిక్‌ల పేరుతో వైద్య చికిత్సలు నిర్వహిస్తున్న నకిలీ వైద్యులపై తెలంగాణ వైద్య మండలి కొరఢా ఝులిపించింది. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా తనిఖీలు నిర్వహించిన అధికారులు 11 మందిపై కేసు నమోదు చేయగా.. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురిని రిమాండ్‌కు తరలించినట్టు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 11 మంది నకిలీ వైద్యులు ఆర్ ఎం పి లపైన 319(2),318(4) బిఎన్ఎస్,20(ii),22 టి ఎం పి ఆర్,ఎన్ ఎం సి చట్టం 34,54 ప్రకారం కేసు నమోదు చేసినట్టు తెలిపారు.

వైద్యం చేయడానికి వీరు ఎటువంటి అర్హులు కారని అల్లోపతి వైద్యం చేయాలంటే కనీస విద్యార్హత ఎం బి బి ఎస్ చేసి ఉండాలని ఆలా కాకుండా ఎవరు అల్లోపతి /మోడర్న్ మెడిసిన్ ప్రాక్టీస్ చేసిన ఎన్ ఎం సి చట్ట ప్రకారం ఒక సంవత్సరం జైలు శిక్ష, 5 లక్షల వరకు జరిమానా కు శిక్షర్హులు అని తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వైస్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆర్‌ఎంపి అని బోర్డు పెట్టుకొని అల్లోపతి వైద్యం చేసే వారికి వైద్య పరంగా ఎటువంటి అర్హత లేదని వీరి బారిన పడి చాలా మంది ప్రజలు ఇబ్బంది పడుతూ కౌన్సిల్ కి ఫిర్యాధులు చేస్తున్నారని తెలిపారు. ఎవరైనా వీరి భాధితులు ఉంటే వారు రాసే ప్రెస్క్రిప్షన్, నకిలీ వైద్యుడి వివరాలు, అడ్రస్ తో anti-quackerytsmc@ onlinetsmc.in లేదా 9154382727 నెంబర్ కి వాట్సాప్ ద్వారా ఫిర్యాదు చేయాలని , ఫిర్యాదు దారుల వివరాలు గోప్యంగా ఉంటాయాని తెలిపారు. డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ లో నలుగురు నకిలీ వైద్యుల కి రిమాండ్ కు తరలించినట్లు అయన వివరించారు.

**కేసు నమోదైన వారి వివరాలు**
**పోలీస్ స్టేషన్‌ల వారీగా**

**బాన్సువాడ పోలీస్ స్టేషన్:**
1.బొడ్డు వెంకట్ రెడ్డి-శ్రీ సాయి శ్రీనివాస ఫస్ట్ ఎయిడ్ సెంటర్
2.వి.సురేష్ -గౌరీ శంకర్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్
3.ఎం.ప్రకాష్ - వెంకట సాయి ఫస్ట్ ఎయిడ్ సెంటర్
**డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్**
4.ఆర్.రాజశేఖర్ -మానస హాస్పిటల్
5.ఎం.వెంకటేశ్వర్ - మణికంఠ ఫస్ట్ ఎయిడ్ సెంటర్
6. ఎస్. ధత్తద్రి - ప్రశాంత్ క్లినిక్
7. గోలి సందీప్ - శ్రీ లక్ష్మి నరసింహ క్లినిక్ (రిమాండ్)
**ఇందల్ వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో**
8. కానుల గంగాధర్ -శ్రీ సాయి గంగ క్లినిక్
**ముగ్పాల్ పోలీస్ స్టేషన్ :(మంచిప్ప గ్రామం),**
9.సూర మహేష్ కుమార్ - సూర ఫస్ట్ ఎయిడ్ సెంటర్,
10.ఎం. విట్టల్ సింగ్ -ప్రగతి ఫస్ట్ ఎయిడ్ సెంటర్,
**నిజామాబాద్ 5 వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో**
11. మల్లేశం చందన క్లినిక్

# పీఎంపీ క్లినిక్‌లో పిల్లలు పుట్టేందుకు మందులు

- ప్రజల అమాయకత్వాన్ని క్యాష్ చేసుకుంటున్న వైనం
- విషయం తెలుసుకొని విస్తుపోయిన వైద్యాధికారులు.. చర్యలు మాత్రం శూన్యం

నవతెలంగాణ-కామారెడ్డి



శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రంలో వైద్యాధికారుల తనిఖీలు

అదో పీఎంపీ క్లినిక్. అక్కడ ప్రథమ చికిత్సలే నిర్వహిస్తారనుకుంటే మీరు సూదిపై కాలేసినట్టే. ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకోని.. ఏకంగా పిల్లలు పుట్టేందుకే మందులు ఇస్తుండటం గమనార్హం. మూఢన మ్మకాలతో, ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకోని వేలాది రూపాయలు వసూలు చేస్తున్నట్టు సమాచారం. ఈ తతంగం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండ లంలోని గజ్యనాయక్ తండాలో (మాచారెడ్డి ఎక్స్‌రోడ్)లో గత కొన్నేండ్లుగా యథేచ్ఛగా కొనసాగుతోంది. అక్కడ తనిఖీ చేసిన మండల వైద్యాధికారి సైతం సదరు క్లినిక్ నిర్వహిస్తున్న తీరు పట్ల ఆశ్చర్యపోయారు. వీటన్నింటినీ మానుకోవాలని మూడు నెలల క్రితమే సూచించినా.. తీరు మారలేదు. తాజాగా ఈ నెల 21వ తేదీన మంగళవారం తనిఖీలకు వస్తున్నట్టు తెలిసి సదరు క్లినిక్‌లో గ్లూకోజ్ బాటిళ్ల, ఇంజక్షన్‌లు అన్ని మాయం చేయడం గమనార్హం. అయితే ప్రిస్కిప్షన్ చిటీలు లభించాయి. ఇంత జరుగుతున్నా.. ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

మండల వైద్యాధికారి ఆదర్శ్ ఇటీవల తనిఖీ చేసిన సమయంలో ధ్రువీకరణపత్రం ఏది అడగడంతో 2008 ఫిబ్రవరి 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ రూరల్ మెడికల్ ప్రైవేట్ మెడికల్ ప్రైవేట్ వెల్ఫేర్ అసోసియేషన్ ద్వారా తీసుకున్న సర్టిఫికెట్‌ను చూపెట్టడం గమనార్హం. కనీసం సర్టిఫికేట్‌లపై సైతం అవగాహన లేకపోవడం విస్మయం కలిగించే విషయం.

**ప్రజల అమాయకత్వన్ని సొమ్ము చేసుకుంటున్న వ్యక్తులు**

కొందరు వ్యక్తులు తమకు తెలిసి తెలియని వైద్యంతో తాము మందులతో సంతానము కలగని దంపతులకు సంతానం కలిగేలా చేస్తామని చెబుతూ పేద ప్రజలకు నమ్మ పలుకుతూ లక్షల రూపా యలను దండుకుంటున్నారు. దంపతులకు పిల్లలు కలగకపోవడానికి కారణం భర్త, భార్యకు పూర్తిస్థాయిలో టెస్టులు నిర్వహించిన అనంతరం మాత్రమే వైద్యులు నిర్ధారిస్తారు. సంతానం కలుగుతుందా, లేదా అనేదానికి ఎన్నో ఏండ్లు కష్టపడి వైద్య విభాగంలో కోర్సులు చేసి అత్యాధునిక పద్ధతుల్లో పరీక్షలు నిర్వహించి సమగ్రంగా టెస్టులు చేసిన అనంతరం మాత్రమే ఆ దంపతులకు పిల్లలు కలుగుతారా లేదా అనే విషయాన్ని వైద్యులు నిర్ధారించగలుగుతారు. కానీ ఎలాంటి అనుభవం, ఎలాంటి వైద్య పరీక్షలు నిర్వహించకుండానే సదరు క్లినిక్ నిర్వహించే వ్యక్త పిల్లలు అయ్యేలా తాము చేస్తామని మాచారెడ్డి మండలం తో పాటు ఇతర జిల్లాల నుండి సైతం తమ వద్దకు పిల్లలు కలగని దంపతులను వచ్చేలా ప్రచారం నిర్వహించు కుంటుం డటం గమనార్హం. ఇలాంటి వారిని కట్టడం చేయడంలో వైద్యాధికారులు విఫలమవుతున్నారనే ఆరోపణ లు వ్యక్తమవుతున్నాయి.

**చర్యలు తీసుకుంటాం**
**మండల వైద్యాధికారి ఆదర్శ్ కుమార్**

మాచారెడ్డి మండలంలోని మాచారెడ్డి ఎక్స్ రోడ్లో కొనసాగుతున్న శ్రీనివాస ప్రథమ చికిత్స కేంద్రంపై చర్యలు తీసుకుంటామని మాచారెడ్డి మండల వైద్యాధికారి ఆదర్శ కుమార్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వైద్య చికిత్సలు నిర్వహిస్తుండటంతో పాటు పిల్లలు కలగడానికి మందులు పోస్తున్నట్టు మా దృష్టికి సైతం వచ్చింది. ఇటీవల తనిఖీ చేశాము. శాఖ పరమైన చర్యలు తీసుకుంటాం.

## మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

- వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమంగా ఉంచుకోవాలి
- నెంబర్ ప్లేట్ లేని వాహనాల సీజ్
- నిజామాబాద్ ఏసిపీ ఎల్.రాజావెంకట్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్



మాట్లాడుతున్న ఏసీపీ రాజావెంకట్‌రెడ్డి

నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రజలు మద్యం సేవించి వాహనాలను నడపవద్దని నిజా మాబాద్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ రాజ వెంకట్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనాలు నడిపితే ఏదైనా ప్రమాదం జరిగితే మనల్ని నమ్ముకున్న కుటుంబ సభ్యులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి ఎదురవుతున్న సందర్భాలు ఎన్నో ఉన్నాయని, వాటిని దృష్టిలో పెట్టుకొని వాహనాలు నడిపే ముందు పలు జాగ్రత్తలను తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వాహనాలు నడిపే వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను సక్రమంగా, అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నగరంలోని నాల్గవ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఒకటి, మూడు, నాలుగు, ఐదు పోలీస్ స్టేషన్ పరిధిలో సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు ఎస్సై పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను నిర్వహించారని తనిఖీలలో భాగంగా 29 ద్విచక్ర వాహనాలకు సంబంధిత ధ్రువపత్రాలు అందుబాటులో లేకపోవడం అలాగే బండికి నెబర్ ప్లేట్ లేనందున 29 ద్విచక్ర వాహనాలను సీజ్ చేసినట్టు తెలిపారు. కావున నిజామాబాద్ సబ్ డివిజన్ పరిధిలోని వాహనదారులందరూ ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ సూచించిన నియమ నిబంధనలను పాటించాలని, ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నాణ్యమైన భోజనం అందించాలి

- లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం
- జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

నవతెలంగాణ-ఆర్మూర్



పాఠశాలను పరిశీలిస్తున్న కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు అన్నారు. నందిపేట్ మండలంలోని నూత్‌పల్లి, తొండాకూర్ గ్రామాలలో గల ప్రభుత్వ పాఠశాలలను మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. నూత్‌పల్లిలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. అన్నం సరిగా లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను తనిఖీ చేశారు. బియ్యం నాసిరకంగా ఉండడం, బస్తాలకు ట్యాగ్‌లు లేకుండా చిరిగిపోయి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్‌చేసి నాసిరకం బియ్యం స్థానంలో నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూమ్‌లో నిలువ ఉంచిన ఆహార పదార్థాలు, కూరగాయలు, ఇతర సరుకులను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించి విద్యాబోధన తీరును గమనించారు. విద్యార్థులకు పలు ప్రశ్నలు అడిగి వారి సామర్థ్యాన్ని అంచనా వేశారు. వార్షిక పరీక్షలు సమీపించినందున సిలబస్ పూర్తి చేసి పునశ్చరణ తరగతులు నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఆయా సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి, వారికి ప్రత్యేక తరగతులు నిర్వహించాలని అన్నారు. తొండాకూర్‌లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి విద్యార్థినీ విద్యార్థులకు వడ్డిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నాణ్యతతో కూడిన పౌష్టిక ఆహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. గత సంవత్సరం పదవ తరగతిలో వచ్చిన ఫలితాలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసారి నూటికి నూరుశాతం విద్యార్థులందరూ అత్యుత్తమ గ్రేడ్లతో ఉత్తీర్ణత సాధించేలా నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా పూర్తి చేసుకోవాలని సూచించారు.

**నందిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ..**

మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని రకాల మందులను అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలోని రిజిస్టర్లను తనిఖీ చేసిన కలెక్టర్, స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు. నందిపేట్ తహసీల్దార్ ఆనంద్, ఎంపీఓ లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి 'అపార్' నమోదు చేసుకోవాలి

- డిఐఈఓ



మాట్లాడుతున్న డిఐఈఓ

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

ప్రాథమిక స్థాయి విద్యార్థి దశ నుంచి కళాశాల స్థాయి విద్యార్థులు అందరూ ఆపార్ నమోదు చేయించుకోవాలని జిల్లా ఇంటర్ విద్య అధికారి రవికుమార్ అన్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం హాల్‌లో మంగళవారం మధ్యాహ్నం అపార్ నమోదు ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీధర్ అధ్యక్షతన సమావేశంలో జిల్లా పాఠశాల విద్యాధికారి అశోక్, అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ జీవన్, జిల్లా ప్రభుత్వ కళాశాలల సీనియర్ ప్రిన్సిపాల్ రజీయుద్దీన్ అస్లమ్ పాల్గొన్నారు. జిల్లా ఇంటర్ విద్యాధికారి రవికుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాల స్థాయిలో హెడ్‌మాస్టర్‌లు, ప్రిన్సిపాల్‌లు అందరూ వెంటనే విద్యార్థుల వివరాలు యుడైస్ ద్వారా వన్ నేషన్ వన్ స్టూడెంట్ 12 డిజిట్ గుర్తింపు నెంబర్ పొందాలని అన్నారు. ప్రతి విద్యార్థి తన కెరీర్‌ను అభివృద్ధి, ఉద్యోగం పొందేందుకు అపార్ అవసరమని అన్నారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌లు పాల్గొన్నారు.

## నిలిచిన నిర్మాణ రంగం

**డిమాండ్‌ల పరిష్కారానికి భవన నిర్మాణ రంగ కార్మికుల సమ్మె**



ధర్నాచౌక్‌లో నినాదాలు చేస్తున్న కార్మికులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

భవన నిర్మాణ రంగాల కార్మికుల సంఘం (బిఆర్ఎస్‌కెఎస్) కార్మికులందరూ మంగళవారం నుంచి గురువారం వరకు మేస్త్రి పనులు నిలిపివేశారు. తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పాత కలెక్టరేట్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్మికులు జీవించి ఉన్నంత కాలం లేబర్ కార్డు కొనసాగించాలని, ఇప్పుడు ఉన్నటువంటి సంక్షేమ పథకాలను రెట్టింపు చేసి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. 60 సంవత్సరాలు నిండిన వృద్ధ భవన కార్మికులకు, లేబర్ బోర్డు ద్వారా నెలకు రూ.5000 పెన్షన్ ఇవ్వాలని తెలిపారు. అంతేకాకుండా ప్రమాధవశాత్తు మరణించిన కార్మికుడికి రూ.15లక్షలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సెక్రటరీ ఆరిఫ్, కోశాధికారి రామాంజనేయులు, నిర్మాణ సంఘంనికి అనుబంధమున్న 14 సంఘాలు, జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ వేళల్లో వేడుకలా..?

- నిబంధనలు పాటించకపోతే చర్యలు తీసుకుంటాం
- నోటీసులు అందజేసిన డీఈవో
- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్

నవతెలంగాణ-కామారెడ్డి

'సమావేశం పేరుతో పదవి విరమణ కార్యక్రమం' శీర్షికతో నవతెలంగాణలో ప్రచురితమైన కథనానికి డీఈవో రాజు స్పందించారు. పాఠశాల సమయాలలో పదవీ విరమణ, సన్మాన కార్యక్రమాల నిర్వహణపై కొన్ని సూచనలు సలహాలను నోటీసుల రూపంలో జారీ చేశారు. పదవీ విరమణ పాఠశాల సమయాల్లో, పనివేళల్లో నిర్వహిస్తే బోధనకు ఆటంకం కలుగుతుందని తెలిపారు. ఈ విధంగా ఉపాధ్యాయుల వ్యవహరించడంతో పాఠశాల విద్యా ర్థులు, చుట్టుపక్కల, ఇతర పాఠశాలల్లో పని చేస్తున్న ఇతర ఉపాధ్యాయులతో హాజరవుతున్నారని, ఇది విద్యార్థుల సాధారణ బోధనకు చాలా ఆటంకం కలిగిస్తుందని తెలిపారు. అందుచేత జిల్లాలోని అన్ని ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాశాఖాధికారులు పాఠశాల వేళలలో, సమయాలలో అటువంటి కార్యక్రమాలను అనుమతించవద్దని ఆదేశించారు. అటువంటి ఘటనలు ఏవైనా ఇప్పుడు వెలుగులోకి వచ్చినట్లయనీ, అలాంటి ఇక భవిష్యత్తులో ఈ విషయంలో నిబంధనలు, మార్గదర్శకాలను ఉల్లంఘించినందుకు తప్పుచేసిన అధికారులపై అవసరమైన క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు కచ్చితమైన సమ్మతి కోసం జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులు ఖచ్చితమైన సమ్మతి కోసం కాపీని జిల్లా కలెక్టర్ కు సమర్పించనున్నట్టు తెలిపారు.

## ఇంటర్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి




సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ఇంటర్మీడియట్ ప్రాక్టికల్, థియరీ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3 ఫిబ్రవరి 2025 నుండి 22 ఫిబ్రవరి 2025 వరకు 48 కేంద్రాలలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు, 5 మార్చి 2025 నుండి 25 మార్చి 2025 వరకు 38 కేంద్రాల్లో థియరీ పరీక్షలు జరుగుతాయని తెలిపారు. ప్రాక్టికల్ పరీక్షలు ఆయా తేదీల్లో ఉదయం 9 నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు, మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని తెలిపారు. థియరీ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆయా తేదీల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణ సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రాక్టికల్, థియరీ పరీక్షల నిర్వహణ సమయానికి ముందే వివిధ గ్రామాల నుండి వచ్చే విద్యార్థులకు అసౌకర్యం కలుగకుండా సమయానికి ముందే బస్సులను ఆయా రూట్లలో నడపాలని తెలిపారు. అవసరమైన ఫ్లయింగ్ స్క్వాడ్ లను నియమించాలని తెలిపారు. పరీక్షల నిర్వహణకు చీఫ్ సూపరింటెం డెంట్, డిపార్టుమెంటు ఆఫీసర్స్ లను ప్రభుత్వ కళాశాలలోని సిబ్బందిని నియమించాలని తెలిపారు. పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద 163 (144) సెక్షన్, ఫ్లయింగ్ స్క్వాడ్ లలో పోలీసు సిబ్బందిని కేటాయించాలని తెలిపారు. ఇన్విజిలేషన్ విధులకు అవసరమైన ఉపాధ్యాయులను కేటాయించాలని జిల్లా విద్యా శాఖాధికారినీ ఆదేశించారు. అత్యవసర వైద్య సేవలు అందించడానికి ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద వైద్య సిబ్బందిని మందులతో సహా కేటాయించాలని తెలిపారు. ఆయా పరీక్ష కేంద్రాల్లో పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారి, మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఆయా పరీక్ష కేంద్రాల నుండి వచ్చే జవాబు పత్రాలను పార్శిల్ లను స్వీకరించి సంబంధిత అడ్రస్‌కు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి షేక్ సలాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, ఆర్టీసీ, వైద్యం, పోస్టల్, విద్యుత్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నల్ల బ్యాడ్జీలతో నిరసన

నవతెలంగాణ-భిక్కనూర్



నినాదాలు చేస్తున్న ప్రొఫెసర్‌లు

రాష్ట్రంలోని 12 విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు తమను రెగ్యులైజేషన్ చేయాలని దక్షిణ ప్రాంగణం ప్రిన్సిపల్ ఆఫీసు ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి విశ్వవిద్యాలయాల్లో ఖాళీలను నింపుతామని ప్రకటన చేయడంతో గత 15 సంవత్సరాలుగా నాణ్యమైన విద్యా బోధన చేస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ముందంజలో నిలిపి ఉన్నత విద్యలో విద్యాబోధన చేసి విద్యార్థులతో మంచి ఫలితాలను తెచ్చిన ఘనత కాంట్రాక్ట్ అధ్యాపకులదే అన్నారు. ముఖ్యమంత్రి కాంట్రాక్ట్ అధ్యాపకులను విస్మరించడం బాధాకరమని, కాంట్రాక్ట్ అధ్యాప కులకు బేసిక్, హెచ్‌ఆర్‌ఏ, డిఏతో కూడిన వేతనం చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించి, మిగిలిన ఖాళీలను నింపాలని ముఖ్యమంత్రిని కోరారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర నాయకులు డా.నారాయణ గుప్తా, గర్ల్స్ హాస్టల్ వార్డెన్ డా.సునీత, బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా.యాలాద్రి, డా.నర్సయ్య డా.రమాదేవి, డా.నిరంజన్ శర్మ, వైశాలి, ఎపిఆర్ఒ డా.సరిత, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

## 976 మందికి రైతు భరోసా

నవతెలంగాణ-వర్ని

రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26న రైతు భరోసా కింద వర్ని, చందూర్, మోస్రా మండలాల్లో 976 మంది రైతులకు రైతు భరోసా ఖాతాలో జమ అయినట్టు మండల వ్యవసాయ విస్తరణ అధికారి రాజశేఖర్ ఒక ప్రకటలో తెలిపారు. వారి వివరాల మేరకు చందూర్ మండలం ఘన్‌పూర్ గ్రామ శివారులో గల 458 మంది రైతులకు రూ.47,31,016, వర్ని మండలం మల్లారం గ్రామ శివారులో గల 174 మంది రైతులకు రూ.15,92,414, మోస్రా మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో గల 344 మంది రైతులకు రూ.31,57,340 రైతుల ఖాతాలో జమ అయినట్టు పేర్కొన్నారు.

## జిల్లా న్యాయసేవ సమితి సెక్రటరీని కలిసిన జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి ఏ.ప్రమీల జిల్లా న్యాయ సేవ సమితి సెక్రటరీ గారైన టి.నాగరాణిని మర్యాదపూర్వకంగా కలిసి శాఖకురమైన అంశాల గురించి ఆమె సూచనలు సలహాలను తీసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన ఆరుగురికి జైలు శిక్ష

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేష న్ పరిధిలలో వాహనాదారులు మద్యం తాగి వాహనాలు నడుపడం వలన 22 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించారు. ఈనెల 27వ తేదీన నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సెలింగ్ నిర్వహించి వారిని మంగళవారం జిల్లా మార్నింగ్ కోర్టులో హజరు పర్చగా వారికి నూర్జహన్ బేగం స్పెషల్ జ్యుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు ఒకరోజు, రెండు రోజులు, మూడు రోజులు పాటు జైలు శిక్ష విధించినట్లు తెలియజేశారు. ఐదవ టౌన్ పరిధిలో మెతుకూరు వంశీగౌడ్‌కు రెండు రోజులు, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో విపిన్ కుమార్‌కు ఒకరోజు, నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మిరియాల నవీన్‌కు ఒక రోజు, గౌతమ్‌నగర్‌కు చెందిన గడ్డం శ్రీశైలంకు రెండు రోజులు, డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శేఖర్‌కు మూడు రోజులు, నవీపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో రాథోడ్ కిరణ్‌కు రెండు రోజులు జైలు శిక్ష పడిందని వివరించారు.

## అంబేద్కర్ వేషాధారణలో ఆకట్టుకున్న టీచర్



నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం పెంటాకలాన్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు నందిగామ అబ్బయ్య గణతంత్ర దినోత్సవం సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ వేషధారణలో రాజ్యాంగం పట్టుకన్న ఆహార్యం అందరిని ఆకట్టుకుంది. అచ్చుగుద్దినట్లు చూపుడువేలు చూపుతూ, చేతిలో భారత రాజ్యాంగం పట్టుకుని అంబేద్కర్ లాగే నిలబడి విద్యార్థులను ఆకట్టుకున్నారు. అలాగే గత సంవత్సరం విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో నృత్యం చేసి ఆకట్టుకున్నారు. గతంలో 42 మంది విద్యార్థులు ఉండగా ఈయన ఇంచార్జి హెచ్ఎంగా బాధ్యతలు తీసుకున్న తరువాత విద్యార్థుల సంఖ్య 65కు పెంచారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ వారిని పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహిస్తున్నారు.

## గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు వ్యాఖ్యలు సరికావు

- బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రజా సాంస్కృతిక యుద్ధనౌక గద్దర్‌పై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన దిగజారుడు వ్యాఖ్యలను బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ తీవ్రంగా ఖండించారు. హైదరాబాద్ నల్లకుంటలో గల బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయం నుండి విలేకరులకు విడుదల చేసిన ఒక ప్రకటనలో దండి వెంకట్ మాట్లాడుతూ.. రాజ్యాంగ బద్ధ కేంద్ర మంత్రిగా విధులు నిర్వహిస్తున్న బండి సంజయ్ గద్దర్‌పై చేసిన దిగజారుడు రాజకీయ వాఖ్యలు చేశారని, ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా యుద్ధ నౌక గద్దర్ అజాత శత్రువు అని ఆయన అన్నారు. బిజెపి కేంద్ర మంత్రి బండి సంజయ్ దిగజారుడు రాజకీయాలకు తెలంగాణ ప్రజలు సరైన సమాధానం చెపుతారని దండి వెంకట్ తెలిపారు.

## జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్‌జోన్ 12 వైస్‌చైర్మన్‌గా విజయానంద్




నవతెలంగాణ-కంఠేశ్వర్

జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జోన్ 12 ప్రమాణస్వీకార కార్యక్రమాన్ని సోమవారం హైదరాబాద్‌లోని హెూటల్ జల్సాన్‌లో నిర్వహించారు. మొదట 2025 జోన్ 12 చైర్మన్‌గా డీవీఎస్పి గుప్తకు 2024 చైర్మన్ జివిఎస్ రాజు ప్రమాణ స్వీకారం చేయించారు. తదుపరి 2025 చైర్మన్ డీవీఎస్పి గుప్త వారి 2025 బోర్డు సభ్యులకు ప్రమాణ స్వీకారం చేయించారు. ఇందూర్‌కు చెందిన జిల్కార్ విజయానంద్ వైస్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. జెసిఐలో 2011 నుంచి 2020 వరకు సేవలను గుర్తించి తనకు అలుమ్ని క్లబ్‌లో స్థానం దక్కడం చాలా సంతోషంగా ఉందని, దీనికి కారణం తన జెసిఐ ఇందూర్ కుటుంబ సభ్యులని విజయానంద్ హర్షం వ్యక్తం చేశారు. దీనికి ముఖ్య అతిథులుగా జెసిఐ ఇండియా అలుమ్ని క్లబ్ జాతీయ అధ్యక్షురాలు అంజలి గుప్త బాత్ర, జాతీయ అధికారులు సునీల్ కుమార్, మనోజ్ టక్కర్, కమల్ కుమార్, కిరణ్ బంటు, జోన్ జెసిఐ అధ్యక్షులు చతుర్వేది వుటుకూరు, వైస్‌చైర్మన్‌లు నవీన్ చవళ్ళ, శ్రీనివాస్ వీరబొమ్మ సురేందర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాస్, కోశాధికారి శ్యాంసుందర్, డైరెక్టర్ చంద్రశేఖర్, ఇందూర్ సభ్యులు లావణ్య, పద్మ శ్రీనివాస్, ఆనంద్ సోమని పాల్గొన్నారు.

## జైతాపూర్‌ను మోడల్‌గా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే లక్ష్యం

- సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ



సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న పలువురు

నవతెలంగాణ-ఎడపల్లి

జైతాపూర్ గ్రామాన్ని మోడల్‌గా తీర్చిదిద్దడమే ఎమ్మెల్యే లక్ష్యమని సహకార సంఘం అధ్యక్షులు కరటూరి సత్యనారాయణ అన్నారు. మండలంలో జైతాపూర్ గ్రామంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని, ఇందులో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించారని గుర్తుచేశారు. జైతాపూర్ గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యే ముందుకు రావడం పట్ల తాము హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 26న బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి చేతుల మీదుగా నాలుగు పథకాలలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు సూరిబాబు, మదన్ భాస్కర్, కృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ట్యాక్స్ ఎగవేత దార్లను కాపాడుతున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

- బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) బిఎల్పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

మున్సిపల్ టాక్స్ ఎగవేత దారులను మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కాపాడుతున్నారని బహుజన లెఫ్ట్ పార్టీ బిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అన్నారు. మంగళవారం నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించాల్సిన కోట్లాది రూపాయల టాక్సులు కొంతమంది వ్యాపారస్తులు చెల్లించడం లేదని వస్తున్న ఆరోపణల నేపథ్యంలో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌కు అక్టోబర్ 7, 2024న సమాచార హక్కు చట్టం 2005 సెక్షన్ 6(ఐ)ని అనుసరించి సెక్షన్ 4 (ఐబీ) ప్రకారం 2022-2023 సంవత్సరానికి వ్యాపార సంస్థలు మున్సిపల్ కార్పొరేషన్‌కు చెల్లించినా, చెల్లించాల్సిన ట్యాక్స్ వివరాలు ఇవ్వమని దరఖాస్తు చేసినట్టు తెలియజేశారు. మున్సిపల్ కార్పొరేషన్ రెవెన్యూ సెక్షన్‌లో జరుగుతున్న అవినీతి ఆరోపణలపై జిల్లా కలెక్టర్ విచారణ జరిపి దోషులుగా తేలిన వారిని ముఖ్యంగా డిప్యూటీ కమిషనర్ గత ఆరు నెలలుగా కార్మికుల పట్ల, రెవెన్యూ వసులులో ఆయన వ్యవహరిస్తున్న తీరుపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలని బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు.

# అధికారంలో లేకున్నా.. అభివృద్ధి చేస్తున్నాం

- ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే వేముల
- మాజీ రాజ్యసభ సభ్యుడు సంతోష్ కుమార్ రూ.2 కోట్ల నిధులు అందించినట్టు వెల్లడి

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

వేల్పూర్ మండల కేంద్రంలో మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ నిధులతో మంజూరైన పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మంగళవారం శంకుస్థాపన చేశారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.25 లక్షలతో రిన్నోవేషన్ పనులకు, రూ.20లక్షలతో ముదిరాజ్ సంఘం భవన నిర్మాణ పనులకు, మండల కేంద్రంలోని ఇండోర్ స్టేడియంలో రూ.35 లక్షలతో వుడెన్ ఫ్లోరింగ్, ఇతర పనులకు నిర్వహించిన శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. నా స్వంత గ్రామం వేల్పూర్‌లో పలు అభివృద్ధి పనులకు మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ తన నిధుల నుంచి సుమారు రెండు కోట్ల రూపాయలు మంజూరు ఇచ్చారన్నారు. ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేదని, అభివృద్ధి పనులకు నిధులు తీసుకురావడం కష్టమవుతున్న తరుణంలో అప్పటి రాజ్యసభ సభ్యులు, స్నేహితులు సంతోష్ కుమార్‌ను అడగగానే వేల్పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు 2 కోట్లపై చిలుకు నిధులు మంజూరు ఇచ్చినారన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

గ్రామంలో రూ.30 లక్షలు ఇండోర్ స్టేడియంకు, రూ.కోటి 20 లక్షలు ప్రాథమిక పాఠశాల భవనానికి, 25 లక్షలు ఉన్నత పాఠశాల భవనం కోసం, రూ.20 లక్షలు ముదిరాజ్ సంఘం భవనం, రూ.5 లక్షలు చర్చి గ్రేవీ యార్డ్ కాంపౌండ్ నిర్మాణం, రూ.2 లక్షలు ముస్లీమ్ అంజుమాన్ కమిటీ టాయిలెట్స్ నిర్మాణం కోసం మాజీ రాజ్యసభ సభ్యులు జోగిన పల్లి సంతోష్ కుమార్ నిధులు అందించినట్లు ఈ సందర్భంగా ప్రశాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈ మహేందర్, నాయకులు మూగల రాములు, అధికారులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీలు

నవతెలంగాణ-వర్ని

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంలో భాగంగా వర్ని మండలం లో 1-4-2023 నుంచి 31-3-2024 వరకు జరిగిన పనులపై అధికారులు మంగళవారం మండల అభివృద్ధి కార్యాలయం లో సామజిక తనిఖీ నివేదికను ప్రజా వేదిక నిర్వహించారు. పనికి ఉపాధి కూలీలు చేసిన పని వివారులతో పాటు ప్రభుత్వం రోజుకు ఇచ్చిన కూలీ వివరాలు ఆసిగి తెలుసుకొన్నారు. పెండింగ్‌లో ఉన్న పనులకు కారణాలు అడిగి తెలుసుకొన్నారు. కార్యక్రమంలో డిఆర్డిఏ, డి ఆర్ డి ఓ సాయ గౌడ్, డిస్టిక్ విజిలెన్స్ ఆఫీసర్ నారాయణ, ఎంపీడీవో రాజేశ్వర్, ఏపీవో మనోహర్, టీఏ లు వినోద్, సురేష్ ,ఈసీ అరుణ్, క్షేత్ర సహాయకులు సామాజిక తనిఖీ సిబ్బంది ఎస్ఆర్పి రమేష్, డిఆర్పీలు అన్ని గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం లోపించొద్దు

- మైనారిటీ గురుకులాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ-బోధన్

పారిశుధ్యం లోపించొద్దని అదనపు కలెక్టర్, మున్సిపల్ ప్రత్యేక అధికారి అంకిత్ కుమార్ అన్నారు. బోధన్ పట్టణంలోని మైనారిటీ గురుకుల పాఠశాల, కళాశాలను మంగళవారం అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల కోసం సిద్ధం చేసిన వంటలను, ఆహార నాణ్యతను, మెను, మౌలిక సదుపాయాలను పరిశీలించారు. అలాగే గురుకుల పాఠశాలలో పారిశుధ్యం ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఆయన వెంట సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కమిషనర్ వెంకటనారాయణ తదితరులున్నారు.

**మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష..**

బోధన్ మున్సిపల్ ప్రత్యేక అధికారిగా బాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ అంకిత్ మంగళవారం మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. బోధన్ పట్టణంలోని పరిస్థితుల కార్యాచరణ, కార్యాలయ పరిస్థితులు, తదితర అంశాలపై చర్చించారు. పట్టణ ప్రగతిలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ సూచించారు.

ఆస్తిపన్ను వసూళ్లతో పాటు పారిశుధ్యం నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.




వంటశాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ వికాస్ మహతో

## పేకాటరాయుళ్ల అరెస్ట్

నవతెలంగాణ-మోర్తాడ్

మండల కేంద్రంలోని ఎస్సీ, బీసీ కాలనీలో సోమవారం రాత్రి పేకాటాడుతున్న స్థావరంపై దాడి చేసి 12 మందిని పట్టుకున్నట్లు ఎస్సై విక్రం మంగళవారం తెలిపారు. ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఎస్సీ, బీసీ కాలనీలోని ఎరుకల నివాస గృహంలో పేకాటాడుతున్నారన్న సమాచారం మేరకు దాడి చేయగా 12 మందిని పట్టుకుని వారి వద్ద నుంచి రూ.2,35,470 నగదు, 7 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్టు పేర్కొన్నారు.

## ఘనంగా వాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు



వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న కళాశాల బృందం

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని వాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల వార్షికోత్సవ వేడుకలు విద్యార్థిని విద్యార్థులు కాలూర్ రోడ్‌లో గల మున్నూరుకాపు హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వాణి ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ రమేష్ గౌడ్, ప్రిన్సిపాల్ పుల్గం స్వప్న, పులగం మహేష్ కుమార్ హాజరయ్యారు. మొదట జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించే విధంగా ముందుకు సాగాలన్నారు. లక్ష్యం సాధించేవరకు ఎంత కష్టాన్నైనా భరించి సాధించాలన్నారు. అలా అనుకున్నది సాధించినప్పుడే తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరును తీసుకువచ్చిన వారవుతారని తెలిపారు. అనంతరం ప్రారంభమైన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో పాటు నృత్యాలు చేసి ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

# జీపీలో అవకతవకలపై విచారణ

- రికార్డులు తనిఖీ చేసిన డీఎల్‌పీవో

నవతెలంగాణ-దోమకొండ

మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో డిఎల్పిఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలు రికార్డులు మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఓ మాట్లాడుతూ.. దోమకొండలో గతంలో పని చేసిన సెక్రటరీ సౌజన్య పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా పలు అనుమతులు ఇచ్చారని తెలిపారు. గ్రామంలో భవన నిర్మాణ అనుమతులు, నిబంధనలకు విరుద్ధంగా ఆస్తి మార్పిడి మ్యుటేషన్ చేయడం గ్రామంలో భారత్ పెట్రోల్ బంకు, హిందుస్థాన్ పెట్రోలియం బంకులకు నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు ఇవ్వడం, పెట్రోల్ బంకులకు టాక్స్ జారీ చేయకపోవడం, ఓనర్ షిప్ యాజమాన్య ధ్రువీకరణ పత్రం ఆన్‌లైన్‌లో ఇవ్వకపోవడం, వందల సంఖ్యలో ఖాళీ స్థలాలకు అసెస్మెంట్ నెంబర్ కేటాయించడం, గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగం, నిబంధన విరుద్ధంగా బిల్లులు చెల్లించడం లాంటివి గుర్తించినట్లు తెలిపారు. గ్రామపంచాయతీ అడ్వాన్స్ తీర్మానం చేయడంపై గత ఐదు నెలల క్రితం ఎంపీడీవో ప్రవీణ్ కుమార్ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా పై స్థాయి అధికారుల ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకుని పూర్తి వివరాలు సేకరించి నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తామని డిఎల్‌పివో శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి సౌజన్య, యాదగిరి, సిబ్బంది ఉన్నారు.



రికార్డులు తనిఖీ చేస్తున్న డీఎల్‌పీవో శ్రీనివాస్

## డబ్బులు ఇవ్వనందుకు తల్లిని చంపిన తనయుడు

నవతెలంగాణ-పొతంగల్

డబ్బులు అడిగితే ఇవ్వలేదని కొడుకు తన తల్లిని కడతేర్చాడు. ఈ ఘటన మండలంలోని జల్లపల్లిఫారంలో ఆలస్యంగా వెలుగుజూసింది. ఎస్ఐ సందీప్ వివరాల ప్రకారం.. నేనావత్ రాములు అనే యువకుడు రెండు రోజుల క్రితం తన తల్లి మంగ్లీబాయి (80)ని డబ్బులు అడిగాడు. ఆమె ఇవ్వకపోవడంతో ఆమెను కొట్టి చంపాడు. తర్వాత ఆమె వద్దనున్న వెండి ఆభరణాలను తీసుకుని మృతదేహాన్ని చెరువు కట్ట వద్ద పడేశాడు. సమాచారం అందుకున్న పోలీసులు మంగళవారం ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



మంగ్లీబాయి (ఫైల్)

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2009-10 చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యానేర్పిన గురువులను ఆహ్వానించి సన్మానించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. 15 సంవత్సరాల తర్వాత కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ఇక్కడ పాఠశాల చదువుకుని ఎక్కడెక్కడో స్థిరపడ్డ విద్యార్థులు అందరూ మళ్లీ ఒకచోట కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

నవతెలంగాణ-భిక్కనూర్

మండలంలోని మోటాటిపల్లి గ్రామంలో ఇటీవల కాలంలో మరణించిన రాజయ్య కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గంప గోవర్దన్ మంగళవారం పరామర్శించారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాపురెడ్డి, నర్సారెడ్డి, సాయగౌడ్, చంద్రం, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## శ్రీ కాలబైరవ స్వామి ఆలయంలో అన్నదానం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని ఇసన్నపల్లి (రామారెడ్డి)లో వెలసిన శ్రీ కాలబైరవ స్వామి ఆలయంలో నిర్వహించిన సింధూర పూజలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ అన్నదానం నిర్వహించారు.



## పిల్లలకు న్యాయం చేయాలని ఆందోళన

నవతెలంగాణ-భిక్కనూర్



మండలంలోని రామేశ్వర్‌పల్లి, మల్లుపల్లి గ్రామాల్లో పోలీసుల బందోబస్తు మంగళవారం నిర్వహించారు. మల్లుపల్లి గ్రామానికి చెందిన నారాయణ సంగారెడ్డి జిల్లాలో హత్యకు గురైన విషయం తెలిసిందే.. నారాయణ పిల్లలకు న్యాయం జరిగేంతవరకు అంత్యక్రియలు నిర్వహించేది లేదని గ్రామస్తులు, బంధువులు భీష్మించుకు కూర్చుండడంతో ఆయన అంత్రక్రియలు ఆలస్యంగా నిర్వహించారు. వివరాల్లోకి వెళితే నారాయణ మృతదేహాన్ని సంగారెడ్డిలో పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం గ్రామానికి తీసుకువచ్చే సమయంలో నారాయణ మృతదేహాన్ని హత్య కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన వ్యక్తి ఇంటి వద్ద వేస్తామని గ్రామస్తులు, బంధువులు అనడంతో మల్లుపల్లి గ్రామంతో పాటుగా రామేశ్వర్‌పల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం నుండి పోలీసులు భారీ బందోబస్తును నిర్వహించారు. దీంతో ఇరు గ్రామాల పెద్దలు సమావేశమై నిందితుడు రాకేష్ కుటుంబ సభ్యులతో మాట్లాడి నారాయణ పిల్లలకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చిన అనంతరం నారాయణ అంత్రక్రియలను మల్లు పల్లిలో నిర్వహించారు. అంత్యక్రియలు సజావుగా జరగడంతో పోలీసులు ఇరు గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## రికవరీ చేసిన ఫోన్లు బాధితులకు అప్పగింత




బాధితులకు ఫోన్లను అప్పగిస్తున్న సీఐ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పోగొట్టుకున్న ముగ్గురు బాధితుల సెల్ ఫోన్‌లను సిఈఐఆర్ పోర్టల్ ద్వారా సేకరించి మంగళవారం అప్పగించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భూమన్న శ్రీరామ్, సురేష్ వేరువేరు సమయాల్లో సెల్ ఫోన్లు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. సిఈఐఆర్ పోర్టల్ ద్వారా దర్యాప్తు చేసి సెల్‌ఫోన్లను సేకరించారు. ఈ మేరకు మంగళవారం కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో సేకరించిన సెల్‌ఫోన్‌లను తిరిగి బాధితులకు భీంగల్ సీఐ పొన్నం సత్యనారాయణ చేతుల మీదుగా అప్పగించినట్లు కమ్మర్‌పల్లి ఎస్ఐ జి.అనిల్‌రెడ్డి తెలిపారు. పోగొట్టుకున్న తమ ఫోన్లను రికవరీ చేసి అప్పగించిన పోలీసులకు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com


## ఓబిసి బీజేపీ యువమోర్చా మండలాధ్యక్షునిగా గుండా శ్రీనివాస్

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని తానాకలాన్ గ్రామానికి చెందిన గుండా శ్రీనివాస్‌కు బోధన్ నియోజకవర్గ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఓబీసీ యువ మోర్చా బీజేపీ మండలాధ్యక్షునిగా నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎడపల్లి ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం గుండ శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి కృషి చేయడంతో పాటు బోధన్ నియోజకవర్గం బిజెపి శాఖకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి మండల ముదిరాజ్ కమిటీ అధ్యక్షులు ఓడ్డెన్న, ప్రధాన కార్యదర్శి జనార్ధన్, ఉపాధ్యక్షులు పెసారి ఆంజనేయులు, సంయుక్త కార్యదర్శులు అశోక్, స్వామి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.


సన్మానించిన పలువురు

## పదిలో మంచి ఫలితాలు తీసుకురావాలి

- డీఈవో రాజు

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

పదవ తరగతిలో విద్యార్థులు కష్టపడి చదువుకొని మంచి ఫలితాలు తీసుకురావాలని జిల్లా విద్యాధికారి రాజు విద్యార్థులకు సూచించారు. మంగళవారం రాజంపేట్ మండలంలోని కేజీబీవీ, ప్రభుత్వ ఉన్నత, ఎంపీపీఎస్ పాఠశాలను సందర్శించారు. ఆటోమేటిక్ పర్మినెంట్ అకాడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ పరిశీలించి ఆపార్ రిజిస్ట్రీ వేగవంతం చేయాలని తెలిపారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పూర్ణచందర్, ఉపాధ్యాయులు, ఏసిజిఈ అధికారి బలరాం నాయక్, డివో అసిస్టెంట్ బాలు, సీఆర్పీలు లింగం, సాయిరెడ్డి, విద్యార్థులు ఉన్నారు.



# పోషకలోపం పెరుగుతోంది

- దానిని నివారించాలి
- డీపీఎం రమేష్‌బాబు
- పలు మండలాల్లో పోషణ లోపం నివారించడంపై అవగాహన

నవతెలంగాణ-విలేకరుల బృందం

**సదాశివనగర్ :** పిల్లల్లో పోషకలోపం పెరుగుతోందని.. దానిని నివారించేందుకు కృషి చేయాలని డీపీఎం రమేష్‌బాబు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాలయంలో పిల్లల్లో పోషణ లోపాన్ని నివారించడంపై డిపియం రమేష్ బాబు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో ఐదేళ్ల లోపు పిల్లల్లో పోషకలోపం పెరుగుతుందన్నారు. దీనివల్ల వారి శారీరక పెరుగుదల, మానసిక వికాసం బలహీనపడుతుందని వివరించారు. పిల్లల్లో పోషణ లోపాన్ని సాధారణ ఆరోగ్య, పోషకాహార పద్ధతులను అనుసరించి పరిష్కరించవచ్చునని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపియం రాజిరెడ్డి, అంగన్వాడీ సూపర్‌వైజర్ పద్మ, పద్మావతి, సిసిలు, సిఎలు తదితరులు పాల్గొన్నారు.

**రాజంపేట్(భిక్కనూర్) :** రాజంపేట్ మండలంలోని కొండాపూర్ గ్రామంలో మంగళవారం స్త్రీ శక్తి గ్రామ సంఘంలో ఆరోగ్యం, చిన్నారుల పోషణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. 5 సంవత్సరాల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, అనారోగ్యానికి గురైన పిల్లలకు తల్లిపాలు, వ్యాధులు రాకుండా టీకాలు, మందులు, పోషణ పదార్థాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీసీ భాగయ్య, సంఘం సభ్యులు లావణ్య, రాజమణి, వీవోఏ రజిత, తదితరులు పాల్గొన్నారు.

**జుక్కల్ :** మండలంలోని ప్రతి గ్రామ సంఘాల సభ్యులకు పోషణ లోపంపై సీసీ, సీఏలకు అవగాహన కల్పిస్తున్నామని ఏపీఎం జగదీష్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపిఎం మాట్లాడుతూ.. ప్రతి గ్రామాలలో ఐదేళ్ల లోపు పిల్లల్లో పోషకలోపం పెరుగుతుందన్నారు. దీనివల్ల వారి శారీరక పెరుగుదల, మానసిక వికాసం బలహీనపడుతుందని వివరించారు. పిల్లల్లో పోషణ లోపాన్ని సాధారణ ఆరోగ్య, పోషకాహార పద్ధతులను అనుసరించి పరిష్కరించవచ్చునని సూచించారు.


జుక్కల్: మాట్లాడుతున్న ఏపీఎం జగదీష్

## నేడు ఎమ్మెల్యే రాక

నవతెలంగాణ-తాడ్వాయి

ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ రావు బుధవారం జరిగే భీమేశ్వర ఉత్సవాలకు హాజరవుతారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జూకంటి వెంకట్‌రెడ్డి మంగళవారం తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మధ్యాహ్నం జరిగే పూజా కార్యక్రమంలో పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మండల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఆర్మూర్

విద్య పేరుతో వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ నవ నిర్మాణ విద్యార్థి సేన జిల్లా సంయుక్త కార్యదర్శి వెంకటేష్ నాయక్ అన్నారు. మంగళవారం మండల విద్యాధికారి రాజగంగారంకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో ప్రయివేటు విద్యాసంస్థలు విచ్చలవిడిగా నడుస్తున్నాయన్నారు. ఇష్టానుసారంగా ఫీజులు వసూళ్లు చేస్తున్నారని విమర్శించారు. నిబంధనలు పాటించకుండా విద్యా సంస్థలను నడిపిస్తున్న విద్యాసంస్థలపై వెంటనే చర్యలు తీసుకోవాలని, అలాంటి విద్యాసంస్థల గుర్తింపును రద్దు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దిలీప్, సాయి, కిషోర్, వికాస్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు దుస్తులు పంపిణీ


కార్మికులకు దుస్తులు అందజేత

నవతెలంగాణ-బోధన్

లయన్స్ క్లబ్ ప్రతినిధి, మాజీ కౌన్సిలర్ సత్యనారాయణ సోమవారం రాత్రి మున్సిపల్ కార్మికులకు నూతన దుస్తులను పంపిణీ చేశారు. మున్సిపల్ కార్మికులుగా పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడుతూ తనవంతు భాగంగా 53 మందికి దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రతినిధులు రామకృష్ణ, శ్రీకాంత్ కాలనీవాసులు పాల్గొన్నారు.

## విరబూసిన మామిడి పూత



నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డి శివారులోని పంట పొలాల వద్ద ఉన్న మామిడి చెట్లు విరగబూశాయి. అడ్లూర్ ఎల్లారెడ్డి నుంచి రామారెడ్డి మండలం వెళ్లే రోడ్డు సమీపంలో పొలాల్లో ఈ మామిడిచెట్లు ఆకర్షిస్తున్నాయి. దీంతో ఈ రోడ్డు గుండా వెళ్లే వారందరూ వాటిని తిలకిస్తూ ఆనందిస్తున్నారు.

## పెద్దతడుగూరులో దొంగతనం


సీసీ కెమెరాలో రికార్డయిన దృశ్యాలు

నవతెలంగాణ-మద్నూర్

మండలంలోని పెద్ద తడుగూరు గ్రామంలో సోమవారం రాత్రి ఓ ఇంట్లో దొంగలు పడ్డారు. గత నవంబర్ మాసంలో ఇదే ఇంట్లో దొంగలు పడి బంగారం, వెండి, నగదును అపహరించుకుపోయారు. ముగ్గురు దొంగలు కమ్మ కత్తులతో వచ్చినట్టు సీసీ కెమెరాల ఫుటేజ్ ఆధారంగా తెలుస్తోంది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఎలాంటి దాడీ జరగలేదు. మనుషులుంటే ఏమి జరిగి ఉండేదోనని గ్రామస్తులంతా ఆందోళన చెందుతున్నారు. సోమవారం అర్ధరాత్రి సమయంలో మాస్కులు ధరించి, కమ్మకత్తులు, ఇతర సామగ్రితో తాళాలు పగలగొట్టి దొంగలు ఇంట్లో చొరబడ్డారు. రెండు నెలల వ్యవధిలోనే మళ్లీ అదే ఇంటిపై దొంగలు కన్నేశారు. ఈ ఘటన తెలుసుకున్న పోలీసులు గ్రామాన్ని సందర్శించి దొంగతనానికి గురైన ఇంటిని పరిశీలించారు.

# బీసీ లెక్చరర్ల సంఘం జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-నిజామాబాద్

తెలంగాణ బీసీ లెక్చరర్ల సంఘం జిల్లా అధ్యక్షునిగా నందిపేట్ మండలంలోని అయిలాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ జక్కుల రాధాకిషన్‌ను జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తెలంగాణ బిసి లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కామున సుదర్శన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మామిడి విట్టల్, జిల్లా ఇంచార్జి మండలోజు నరసింహస్వామి (భీంగల్ కళాశాల) సమక్షంలో జిల్లా కమిటీని ఏర్పాటు చేశారు. జిల్లా గౌరవ అధ్యక్షునిగా ధర్పల్లి కళాశాల ప్రిన్సిపాల్ టి.శ్రీనాథ్, జిల్లా కోశాధికారిగా శ్రీ నూకల శ్రీనివాస్, జిల్లా గౌరవ సలహాదారునిగా కృష్ణదాస్, జిల్లా సలహాదారునిగా కార్తే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యాయులుగా పల్లె నివాస్‌గౌడ్, రవీంధర్‌గౌడ్, బల్ల రవి, రాములు, జిల్లా కార్యదర్శులుగా డి.పర్శురాములు, బాలరాజ్, ఎ.రాములు, బి.జగదీష్, బి.శ్రీనివాస్, ప్రభాకర్, ఎం.రామకృష్ణ, సదానంద్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శిగా ఎం.అనిత, జిల్లా మహిళా కార్యదర్శులుగా జి.అర్చన, రీనా, సంధ్యారాణి, కళ్యాణి, వరలక్ష్మి, యూనివర్సిటీ బీసీ ప్రొఫెసర్ల కోఆర్డినేటర్‌గా వన్నెలదాస్ శ్రీనివాస్, డిగ్రీ ప్రభుత్వ బిసి లెక్చరర్ల కోఆర్డినేటర్‌గా ఎం.భూపతి, పాలిటెక్నిక్ బిసి లెక్చరర్స్ కోఆర్డినేటర్ లక్ష్మణశాస్త్రి, డిగ్రీ కాంట్రాక్ట్ బీసీ లెక్చరర్స్ కోఆర్డినేటర్ ఎస్.ప్రవీణ్, ప్రైవేట్ బిసి లెక్చరర్ల కో ఆర్డినేటర్‌గా కిరణ్ కుమార్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గంధం శ్రీనివాస్, చంద్రమోహన్, బాలమల్లు, వెంకటేష్, రాజశేఖర్, గోపి, రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్, ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం అధ్యక్షులు నర్సయ్య, బాల్కొండ కళాశాల ప్రిన్సిపాల్ రజియుద్దీన్ అస్లాం సర్, ఖిల్లా బాయ్స్ కాలేజ్ నిజామాబాద్ ఖాలీక్ హాజరై నియమాకపత్రాలు అందజేశారు. జక్కుల రాధా కిషన్ నియామకం పట్ల పట్టణానికి చెందిన పలువురు శుభాకాంక్షలు తెలిపారు.


సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన రాధాకిషన్‌ను సన్మానించిన పలువురు

## కులగణన నిర్వహించిన ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించాలి

నవతెలంగాణ-మెండోరా

2024లో సమగ్ర కుల గణన నిర్వహించిన ఉపాధ్యాయులకు రావాల్సిన రెమ్యూనరేషన్ వెంటనే చెల్లించి ఉపాధ్యాయుల వ్యక్తిగత ఖాతాల్లో జమ చేయాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ 2024లో కుల గణన సర్వే నిర్వహించి నెలలు గడుస్తున్నా రెమ్యూనరేషన్ చెల్లించకపోవడం సరికాదని వెంటనే చెల్లించి సర్వే చేసిన ఉపాధ్యాయులకు సిసిఎల్‌లు మంజూరు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇ.ప్రభాకర్, యు.రమేష్ ఉన్నారు.

## భేటి బచావో భేటి పడావోపై అవగాహన సదస్సు


భేటి బచావో భేటి పడావో కార్యక్రమంలో పాల్గొన్న పలువురు

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా మహిళా సాధికారిక కేంద్రం భేటి బచావో భేటి పడావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భ లింగ నిర్ధారణ నిషేధ చట్టం, లింగ సమానత్వం, బాల్యవివాహాల, ఫోక్సో, మహిళల చట్టాలపై, మిషన్ శక్తి, బిబిపి స్కీమ్స్, సుకన్య సమృద్ధి యోజన, ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సఖి సిబ్బంది, సిఐ పాల్గొని గృహహింస చట్టం, సఖి సర్వీసెస్‌పై వివరించారు. అలాగే 100, 1930, 1098, 14567 హెల్ప్ లైన్ నెంబర్‌ల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సృజన్ కుమార్, సూపర్‌వైజర్స్, ఏఎన్ఎం, ఆశావర్కర్స్, డ్రగ్ ఎడ్యుకేటర్ తదితరులు పాల్గొన్నారు.

# పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డికి సన్మానం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అంకాపూర్ గ్రామంలో పసుపు బోర్డు చైర్మన్‌గా పల్లె గంగారెడ్డి నియామకం కాగా మంగళవారం స్వగృహంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోటపాటి నరసింహనాయుడు ఆధ్వర్యంలో ప్రముఖ న్యాయవాది వి.బాలయ్య, సామాజిక సేవకుడు కొక్కుల విద్యాసాగర్ తదితరులు పాల్గొని సన్మానించారు. ఈ సందర్భంగా కోటపాటి మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా పసుపు బోర్డు కోసం ఎదురుచూసిన పసుపు రైతుల కల నెరవేరిందన్నారు. పసుపునకు ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసిన బిజెపి అగ్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. స్వదేశీ జాగరణ మంచ్, తెలంగాణ పసుపు రైతుల సంఘం ఆధ్వర్యంలో 2006 నుంచి 2014 వరకు అనేకసార్లు ఢిల్లీకి వెళ్లి ధర్నాలు చేసి వినతిపత్రాలు సమర్పించినప్పటికీ, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. కానీ 2019లో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీఏ ప్రభుత్వం నరేంద్ర మోడీ ఆశీస్సులతో, జిల్లా ఎంపీ ధర్మపురి అరవింద్ చొరవతో నిజామాబాద్ కేంద్రంగా పసుపు బోర్డు ఏర్పాటు చేయడం, దానికి చైర్మన్‌గా జిల్లా రైతుబిడ్డ పల్లె గంగారెడ్డిని చైర్మన్‌గా నియమించడం శుభ పరిణామమని తెలిపారు. రాబోయే రోజులలో పసుపు రైతులకు మేలు జరుగుతుందని కోటపాటి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రుక్మాజి, మామిడిపల్లి రైతు నాయకులు దొనకంటి సాయిరెడ్డి, మల్యాల పోశెట్టి, బిజెపి రాజన్న, పాటకు నర్సారెడ్డి, లక్కారం పెద్ద నర్సింలు, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


గంగారెడ్డిని సన్మానిస్తున్న రైతు సంఘం సభ్యులు

## గ్రేడ్ వన్ కార్యదర్శి కిషన్ రావుకు ప్రశంసాపత్రం


ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండల కేంద్రంలోని నడ్పల్లి గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్‌రావుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకుగానూ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నడ్పల్లి మేజర్ గ్రామ పంచాయతీ గ్రేడ్ వన్ కార్యదర్శి నిట్టు కిషన్ రావు "నవ తెలంగాణ"తో మాట్లాడుతూ ఈ ప్రశంస పత్రం తో మరింత బాధ్యతను పెంచిందని గ్రామ పంచాయతీ పరిధిలో పచ్చదనం పరిశుభ్రత, 100శాతం ఇంటి పన్నుల వసూలు, మురుగు కాలువల పరిశుభ్రత తదితర వాటిపై గ్రామ ప్రజల సహకారంతో గ్రామ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## ఎఫ్‌పీవోకు పసుపు యంత్రాలు

నవతెలంగాణ-బాల్కొండ

స్పైస్ బోర్డు ద్వారా 90 శాతం సబ్సిడీతో బాల్కొండ ఎఫ్‌పీవోకు రెండు పసుపు బాయిలర్స్, రెండు పాలిష్ మెషిన్లు మంజూరు అయ్యాయని మంగళవారం ఎఫ్‌పీవో చైర్మన్ నాగులపల్లి రాజేశ్వర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎఫ్‌పీవోకు పసుపు యంత్రాలు రావడంపై రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పైస్ బోర్డు డిప్యూటీ డైరెక్టర్ సుందరేషన్, వైస్ చైర్మన్ చిన్నయ్య డైరెక్టర్లు నరసయ్య, రాజేశ్వర్, గణేష్, సీతఊఒ ప్రమీల, అకౌంటెంట్ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు రుణాలు, చెల్లింపులపై మహిళా సంఘాలకు అవగాహన

నవతెలంగాణ-రెంజల్

డ్వాక్రా గ్రూపు మహిళలు బ్యాంకుల్లో తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లింపులపై మహిళా సంఘాలకు అవగాహన కల్పించారు. ఏపీఎం చిన్నయ్య, బ్యాంకు మేనేజర్ నాగనాథ్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. మహిళా సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీగారి లక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ అవగాహనా సదస్సులో పలువురు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. రుణాల చెల్లింపులు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని, నెలకు ఒక్కసారైనా ఐకెపి సిబ్బంది, బ్యాంక్ అధికారులు, ఆయా గ్రామాల్లోకి వచ్చి పిల్లలకు అవగాహన కల్పిస్తే రుణాలు సకాలంలో చెల్లించే అవకాశం ఉందని వారు అధికారులకు తెలియపరిచారు. నూతన బైలా ప్రకారం మహిళలు రుణాలను పొందిన వెంటనే క్రమం తప్పకుండా బ్యాంకులో రుణాలను చెల్లించాలని వారు సూచించారు. బుక్ కీపింగ్, ఇతర రిజిస్టర్‌ను సక్రమంగా కొనసాగించేలా ఐకేపీ సిబ్బంది వారికి సహకరించాలని బ్యాంకు మేనేజర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మీగారి లక్ష్మి, కార్యదర్శి మాధవి, కోశాధికారి స్వరూప, సీసీలు భాస్కర్, కృష్ణ, రాజయ్య శివకుమార్, శ్యామల, సునీత, కంప్యూటర్ ఆపరేటర్ తస్లీమా తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న పలువురు

## పీహెచ్సీలో ఆరోగ్య మహిళా

నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)

రాజంపేట్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని మెడికల్ అధికారి విజయ మహాలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా పీహెచ్సీ స్టాఫ్, మహిళలకు అనారోగ్య సమస్యలు, రక్త పరీక్షలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సూచనలు సలహాలు పాటించాలని, ఆరోగ్యం విషయంలో నిర్లక్ష్యం చేయవద్దని మెడికల్ అధికారి సూచించారు. హెల్త్ సూపర్వైజర్ మంజూర్, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## రాత్రి మాత్రమే పోస్తున్న బోరు

తనిఖీ చేసిన అధికారులు


బోరును పరిశీలిస్తున్న అధికారులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలో మైలార్ గ్రామంలో రాత్రిపూట బోరు నడవడం, దినంలో బోరు నడవక పోవడంపై గ్రామస్తుల ఫిర్యాదుతో అధికారులు మంగళవారం తనిఖీ చేపట్టారు. గత నాలుగైదు రోజులుగా గ్రామంలో మూడు ఫేజీల కరెంటు ఉన్నా బోరు మాత్రం రాత్రిపూటనే నడుస్తుంది. దినంలో బోరు నడవకపోవడం వలన గ్రామస్తులకు నీటి అవసరాలు తీరడం లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్తులు తెలియజేశారు. మంగళవారం నాడు ప్రత్యేక అధికారి రవిశంకర్ గ్రామాన్ని ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నయూమ్‌తో కలిసి గ్రామాన్ని సందర్శించారు. సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనంతరం ఆర్ డబ్ల్యూఎస్‌కు సంబంధించిన నీరు బోరు అన్ని సౌకర్యంగా ఉన్నాయని సమస్య కరెంటు వలన వస్తుందని తెలుసుకోవడంతో సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి నీటి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు హామీ ఇవ్వడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చెక్కులను అందజేసిన నాయకులు

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని పలు గ్రామాల్లో కళ్యాణలక్ష్మి లబ్దిదారులకు జుక్కల్ కాంగ్రెస్ నాయకులు సోమవారం చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని చండేగాం, మాదాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమాలలో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కులను గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాదాపూర్ నాయకుడు రాజు పటేల్ మాట్లాడుతూ.. కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేయడం పట్ల లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని, ఇలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందజేయడం వలన ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థాయి కాంగ్రెస్ నాయకులతో పాటు మండల నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్
4
బుధవారం | జనవరి 29, 2025 | www.navatelangana.com

## వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దంపతులు



**నవతెలంగాణ-ఆర్మూర్**
ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి వివాహ వార్షికోత్సవం సందర్భంగా మంగళవారం సతీమణితో కలిసి తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. స్వామివారి ఆశీస్సులు, తీర్థ ప్రసాదాలు తీసుకున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా బిజెపి అసెంబ్లీ కన్వీనర్ పాలెపు రాజు, నెహ్రూ యువ కేంద్రం జిల్లా అడ్వైజరీ కమిటీ మెంబర్ గుగులోత్ తిరుపతి నాయక్, పట్టణ అధ్యక్షులు మందుల బాలు, తదితరులు ఎమ్మెల్యే దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ



చెక్కు అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-రెంజల్**
మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, రెంజల్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గుజ్జుల సాయిరెడ్డి, ఆధ్వర్యంలో లబ్ధిదారుడికి సీఎం సహాయనిధి చెక్కును అందజేశారు. గ్రామానికి చెందిన గుల్ బేగ్ ఆసుపత్రుల ఖర్చుల నిమిత్తం 17వేల రూపాయల చెక్కును అందజేసినటు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెలుమల నర్సయ్య, అష్టం శ్రీనివాస్, గోసుల శ్రీనివాస్, బాబు నాయక్, కుద్దుస్, సురేష్ పాటిల్, సద్దాం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ నేషనల్ గ్రీన్ కోర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



**నవతెలంగాణ-ఆర్మూర్**
తెలంగాణ నేషనల్ గ్రీన్ కార్ప్స్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పెద్దల గంగారెడ్డి ఇంటి వద్ద గల పెరటిలో సహజ పద్ధతిలో సాగు చేస్తున్న చెరుకు, పండ్ల చెట్లు, కూరగాయలు, మొదలైన సాగు పద్ధతులను పిల్లలకు వివరిస్తూ చెరుకు రసాన్ని తీసి బెల్లం వండారు. ఆ బెల్లం సహజసిద్ధంగా ఎలా తయారవుతుందో స్కూల్ పిల్లలు స్వీయ అనుభవంతో నేర్చుకున్నారు. ఈ సందర్భంగా చాలా శ్రమకోర్చి అన్ని ఏర్పాట్లు చేసి పిల్లలకు వివరించినందుకు తెలంగాణ గ్రీన్ కోర్ కోఆర్డినేటర్ విద్యాసాగర్, పెద్దల గంగారెడ్డిని అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ బాయ్స్ పాఠశాల విద్యార్థులు 13 మంది, మామిడిపల్లి పాఠశాల విద్యార్థులు 15, జడ్పిహెచ్ఎస్ పెర్కిట్ తెలుగు మీడియం పాఠశాల విద్యార్థులు 15 మంది, వారితో పాటు ప్రధానోపాధ్యాయులు పి.లక్ష్మీ నరసయ్య, డి.రవీందర్, ఉపాధ్యాయులు గంగా నరసయ్య, లింబాద్రి, పోచన్న, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



ఎమ్మెల్యేను కలిసిన నాయకులు

**నవతెలంగాణ-లింగంపేట్**
ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్‌రావును కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షులు బుర్ర నారగౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో కలిశారు. శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండలంలో నెలకొన్న ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిని సకాలంలో పరిష్కరించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. ఆయన సానుకూలంగా స్పందించారు. సంబంధిత అధికారులతో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో లింగంపేట్ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ నగేష్, యూత్ మండలాధ్యక్షులు రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పూల్‌సింగ్, గోపాల్, ఎల్లారెడ్డి నియోజకవర్గ యూత్ కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు లక్షల విరాళంతో అభివృద్ధి పనులు



కొనసాగుతున్న పనులు

**నవతెలంగాణ-తాడ్వాయి**
మండలంలోని కృష్ణజివాడి గ్రామ సమీపంలో గల రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రెండు లక్షల విరాళంతో రోడ్డు, బెడ్డు పనులు చేపట్టినట్లు ట్రస్ట్ సభ్యులు మంగళవారం తెలిపారు. కామారెడ్డి పట్టణానికి చెందిన రాజేష్ రెండు లక్షల రూపాయలు విరాళం అందజేయగా.. ఆలయ ప్రాంతంలో బెడ్డు, రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. మునుముందు కూడా దాతల సహాయ సహకారాలు ఉండాలని కోరారు.

## భీమేశ్వర ఉత్సవాలకు హాజరుకావాలి

**నవతెలంగాణ-తాడ్వాయి**
మండలంలోని సంతాయి పేట్ గ్రామ శివారులో గల భీమేశ్వర స్వామి ఉత్సవాలకు భక్తులు తరలి రావాలని ఆలయ కమిటీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాలకు దూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం కామారెడ్డి కొత్త బస్టాండ్ నుంచి ఆలయ ప్రాంతం వరకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. భక్తులకు ఇబ్బందులు జరగకుండా మొక్కులు తీర్చుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

## విద్యార్థులకు కౌమారదశ శిక్షణ కార్యక్రమం

**నవతెలంగాణ-రాజంపేట్ (భిక్కనూర్)**
రాజంపేట్ మండలంలోని తలమడ్ల గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8,9,10 తరగతి విద్యార్థులకు కౌమారదశ శిక్షణ కార్యక్రమాన్ని వర్డ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఎంసి రాణి, సీసీ శ్రీవిద్య వంశీ, యాదగిరి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పెరుగుతున్న సమయంలో వచ్చే మార్పుల గురించి, రక్తహీనత, చిన్నారుల రక్షణ చట్టాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బీక్షపతి, భరత్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తాం

- ఎపిడి రవీందర్



మాట్లాడుతున్న ఎపిడి రవీందర్

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**
మార్కెటింగ్ సౌకర్యానికి అవకాశం కల్పిస్తామని ఎపిడి రవీందర్ అన్నారు. మంగళవారం డిచ్‌పల్లి మండలంలోని బీబీపూర్ తాండాలోని (అవుసుల తాండ)లో ఎస్‌హెచ్‌జి సభ్యులు తయారు చేస్తున్న గిరిజన వేషధారణలకు సంబంధించిన ఆభరణాలను, తయారీ విధానాన్ని ఐకెపి ఎంపిడి బి.రవీందర్, డిపిఎం సాయిలు, పలువురు అధికారులతో కలిసి సోమవారం పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకుని వారితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన వేషాధారణకు సంబంధించిన ఆభరణాలు తయారు చేసే వారికి సంబంధించి కావాల్సిన తయారీ నైపుణ్యంలో శిక్షణ, తయారుచేసిన ఆభర ణాలు, మార్కెటింగ్ చేసేవిధంగా సౌకర్యం కల్పిస్తామని వివరించారు. త్వరలో జరగబోయే సరస్ అంతర్జాతీయ ఎస్‌హెచ్‌జి ఉత్పత్తుల తయారీ మేళాకు సభ్యులకు పాల్గొనడానికి అవగాహన కల్పించనున్నట్టు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం గంగాధర్, సిసి స్వప్న, జ్యోతి, సురేష్, ఆపరేటర్ అనిల్, విఓఎ బి.దివ్య, రజిత, సారిక తోపాటు తదితరులు ఉన్నారు.

# యువకులు స్వచ్ఛందంగా ట్రాఫిక్ సేవకు రావడం అభినందనీయం

- ట్రాఫిక్ ఏసీపీ నారాయణ



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ నారాయణ

**నవతెలంగాణ-కంఠేశ్వర్**
రోడ్డు భద్రత వారోత్సవాలలో భాగంగా యువకులు స్వచ్ఛందంగా ట్రాఫిక్ పోలీసుల విధులను అధ్యయనం చేయడం కోసం ముందుకు రావడం రెండు రోజులపాటు ట్రాఫిక్ పోలీసులతో కలిసి వీధిలో వారికి సహకరించటం నిజంగా అభినందనీయమని నిజామాబాద్ ట్రాఫిక్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ నారాయణ తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా యువకుల్లో ఒక నిర్మాణాత్మకమైన మార్పు ఏర్పడుతుందని తద్వారా బాధ్యతాయుతమైన సమాజం నిర్మాణం అవుతుందని వివరించారు. మేరా యువభారత్ నెహ్రూ యువ కేంద్ర సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వహించిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేయబడిన 25 మంది యువకులు రెండు రోజులపాటు నగరంలోని వివిధ చోట్ల విధుల్లో ఉన్న ట్రాఫిక్ కానిస్టేబుల్‌లతో పాటు కలిసి ట్రాఫిక్ నిర్వహణలో శిక్షణ తీసుకున్నారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏసీపీ మాట్లాడుతూ.. బాధ్యతాయుతమైన పౌరుల వల్లనే బాధ్యతాయుతమైన సమాజం నిర్మాణం అవుతుందని తద్వారా దేశంలో అందరికీ మంచి జరుగుతుందని ఆయన వెల్లడించారు. శిక్షణ ముగింపు సందర్భంగా జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో ఎంతోమంది తమ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు నిత్యం చూస్తున్నామని వాటిని కొద్దిపాటి నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యమని ఈ విషయాన్ని పౌరులుగా మనమందరం గుర్తించి ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ఎన్నో ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. మనందరి ప్రాణాలను కాపాడటానికి ఎండ వాన అనే తేడా లేకుండా ఎల్లప్పుడూ ప్రజల కోసం పనిచేస్తున్న ట్రాఫిక్ పోలీసులు నిజంగా అభినందనీయులని తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో ఎంతగానో సహకరించిన ఏసిపికి, ట్రాఫిక్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న యువకులకు ప్రశంసాపత్రం, మై భారత్ డైరీ, పెన్నును అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారిని శైలి బెల్లాల్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పోచమ్మ రేవు బ్రిడ్జి ప్రతిపాదిత స్థలంలో మట్టి నమూనాలు సేకరించిన జిల్లా అధికారులు



మట్టి నమూనాలను సేకరిస్తున్న జిల్లా అధికారులు

**నవతెలంగాణ-గాంధారి**
గాంధారి మండల కేంద్రంలోని పోచమ్మ రేవు బ్రిడ్జి నిర్మాణ స్థలంలో అధికారులు ప్రాథమిక సర్వే చేపట్టారు. ఈ సందర్భంగా మట్టి నమూనాలను జిల్లా పంచాయతీ శాఖ అధికారులు సేకరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల లక్ష్మణ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ తాడ్వాయి సంతోష్, కాంగ్రెస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ తూర్పు రాజులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి లైన్ రమేష్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపిటిసి కామెల్లి బాల్‌రాజ్, కాలభైరవ స్వామి ఆలయ మాజీ అధ్యక్షుడు బెజగం సంతోష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగనిబాబా, కాంగ్రెస్ పార్టీ నాయకులు సంఘని బాలయ్య నీల రవి, ఈశ్వర్ గౌడ్, సంగని బాలయ్య, ఎంద్రాల గోపాల్, సయ్యద్ బషీర్, గడ శంకర్, నితీన్, రైతులు తాడ్వాయి విట్టల్, తాడ్వాయి సంతోష్, పత్తికుమార్, అభిలాష్, తదితర రైతులు పాల్గొన్నారు.

## అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తాం

- ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎక్సైజ్ సూపరింటెండెంట్

**నవతెలంగాణ-కామారెడ్డి**
అర్హులైన గౌడ కులస్తులందరికీ గీతా కార్మిక లైసెన్సులు అందిస్తామని ఎక్సైజ్ సూపరింటెండెంట్ హనుమంతరావు అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో మంగళవారం జైగౌడ ఉద్యమం కామారెడ్డి జిల్లా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గౌడ కులస్తులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గౌడ సమస్యల పరిష్కారానికి జైగౌడ ఉద్యమం చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జైగౌడ ఉద్యమం జిల్లా అధ్యక్షులు రంగోళ్ళ మురళిగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అంకన్నగారి శ్రీనివాస్‌గౌడ్, ఇందూరి సిద్ధాగౌడ్, తలమడ్ల మురళిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఖేల్ ఉత్సవ్



విద్యార్థులకు బహుమతులు అందజేత

**నవతెలంగాణ-డిచ్‌పల్లి**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ తెలంగాణ యూనివర్సిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖేల్ ఉత్సవ్ 2025 క్రీడా పోటీలు ముగిశాయి. బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని వర్సిటీలోని కంప్యూటర్ సైన్స్ బిల్డింగ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు పాల్గొని మాట్లాడుతూ.. దేశంలో యువత రోజురోజుకు మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు బానిసై ఎంతోమంది విద్యార్థులు తమ ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. విద్యార్థులు సుభాష్ చంద్రబోస్ వంటి స్వాతంత్ర్య సమరయోధులను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని యువతకు సూచించారు. స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్‌ను విద్యార్థిలోకమంతా ఆదర్శంగా తీసుకొని వివేకానందుడిలా మన సంస్కృతి సాంప్రదాయాలను కాపాడి ప్రపంచంలోనే భారతదేశాన్ని విశ్వగురు స్థానంలో ఉంచాలని పేర్కొన్నారు. కార్యక్రమానికి అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొఫెసర్ సంపత్ పాల్గొని మాట్లాడుతూ.. విద్యార్థులంతా మొబైల్ ఫోన్లను వదిలేసి మైదానంలోకి వచ్చి క్రీడల్లో పాల్గొని శారీరకంగా మానసికంగా పటిష్టంగా ఉండాలని సూచించారు. ప్రస్తుత సమాజంలో విద్యార్థులంతా మొబైల్ వాడకంలో అలవాటైపోయి భవిష్యత్తును పాడు చేసుకోవద్దన్నారు. కార్యక్రమంలో అతిథిగా ఏబీవీపీ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు, ఇందూరు విభాగ్ రేంజర్ల నరేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బి శివ, రాష్ట్ర కార్యసమితి సభ్యులు అమృత చారి, యూనివర్సిటీ అధ్యక్షులు సాయికుమార్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ మోహన్, యూనివర్సిటీ నాయకులు సమీర్, అక్షయ్, నవీన్, అజయ్, అనిల్, నరేందర్, నాగరాజు, సచిన్, సాయి, రాము, సునీల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కోకిల నాగరాజుకు గౌరవ డాక్టరేట్



**నవతెలంగాణ-ఆర్మూర్**
మండలంలోని అంకాపూర్ గ్రామానికి చెందిన ఎండపల్లి నాగరాజుకు(కోకిల) కళా రంగంలో గౌరవ డాక్టరేట్ లభించింది. గాయకుడిగా, నృత్య దర్శకుడిగా, వ్యాఖ్యాతగా, రచయితగా, మిమిక్రీ, వెంట్రిలాక్విజం కళాకారుడిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా అనేక సంవత్సరాలుగా పల్లెల నుంచి అంతర్జాతీయ వేదికల వరకు తన ఆట, పాట మాటలతో అలరించిన నాగరాజుకు కళా రంగంలో ఈ అవార్డు లభించింది. ఫేమ్ అచీవర్స్, సెలబ్రేషన్స్ సెంచరీస్ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీన ఆగ్రాలో జరిగే కార్యక్రమంలో జార్జియా డిజిటల్ యూనివర్సిటీ వారు నాగరాజుకు గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయనున్నారు. ఆర్ట్ అండ్ కల్చర్ విభాగంలో తెలంగాణ నుంచి ముగ్గురికి ఈ అవార్డు లభించగా.. అందులో అంకాపూర్ గ్రామానికి చెందిన నాగరాజు ఒకరు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా అనేక మంది ప్రముఖుల సభలకు వ్యాఖ్యాతగా, గాయకుడిగా, నృత్య దర్శకుడుగా నాగరాజు ఎన్నో ఏళ్లుగా కళా పోషణ చేస్తున్నారు. అనేకమంది శిష్యులకు ఈ రంగంలో ఉచితంగా శిక్షణ ఇచ్చి ప్రోత్సహించారు. మండలంలోని కోమన్‌పల్లి పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. పట్టణ ప్రాంతానికి చెందిన కళాకారుడికి గౌరవ డాక్టరేట్ లభించడం పట్ల ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

**నవతెలంగాణ-రెంజల్**
మండలంలోని నీలా గ్రామంలోని రైతులకు రాష్ట్ర ప్రభుత్వం గ్రామంలోని చిన్నసన్నకారు రైతులందరికీ రైతు భరోసా డబ్బులు విడుదల చేయడంతో హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి, మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి చిత్రపటాలకు వారు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గంగా కృష్ణ, గ్రామ అధ్యక్షులు హక్ల సాయిలు, ఎమ్మెల్ రాజు, గంగా కిషన్, కృష్ణ, వెంకటేష్, స్థానిక రైతులు పాల్గొన్నారు.

## మున్ముందు అభివృద్ధికి నిర్విరామ కృషి చేస్తాం



**నవతెలంగాణ-ఆర్మూర్**
గత ఐదు సంవత్సరాలుగా కౌన్సిలర్లుగా స్థానిక సమస్యలను తీర్చుతూ అభివృద్ధికి కృషి చేశామని, మున్ముందు అభివృద్ధికి నిర్విరామంగా కృషి చేస్తామని పెర్కిట్ నాలుగవ వార్డు కౌన్సిలర్ పాలెపు రాజు లత మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కౌన్సిలర్‌గా గెలిపించి సహకరించిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతున్నట్టు చెప్పారు. మున్ముందు పట్టణ అభివృద్ధిలో భాగస్వాములై, ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు.

## ప్రతిబాలిక చదువుకోవాలి




అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక

**నవతెలంగాణ-బోధన్**
మహిళ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ, జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం భేటి బచావో భేటి పడావో కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బాలిక విద్యను బలోపేతం చేయడంలో భాగంగా చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. కావున ప్రతీ బాలిక చదువుకోవాలని సూచించారు. అందులో భాగంగా బోధన్ ప్రాజెక్ట్, ఆచన్‌పల్లి సెక్టార్లలో, ప్రభుత్వ ఉన్నత పాఠశాల సంగంలో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ నందిని, కొమరమ్మ, డిహెచ్‌ఈడబ్ల్యూ డిఎంసి స్వప్న, ఐసిపిఎస్ కౌన్సిలర్ జంబ్రు, అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

## జాగారానికి భక్తులు హాజరుకావాలి

**నవతెలంగాణ-తాడ్వాయి**
మండలంలోని సంతాయిపేట్ భీమేష్ ఆలయంలో బుధవారం రాత్రి జరిగే జాగారానికి భక్తులు హాజరుకావాలని వాగేశ్వర కళాబృంద సభ్యులు మంగళవారం తెలిపారు. ఏటా జరిగే ఉత్సవాల్లో జాగారం చేపడతామని.. వివిధ మండలాల నుంచి భక్తులు హాజరుకావాలని కోరారు. కళాబృందం అధ్యక్షులు పాటి మీది బాలరాజు రెడ్డి, విట్టల్ రెడ్డి, రవి, సంజీవరెడ్డి, బాపూరావు, రమేష్ రావు కళాబృందం ఆధ్వర్యంలో భజన కీర్తనలతో పాటు జాగారం చేపట్టనున్నట్లు తెలిపారు.

## చెక్ డ్యాం మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు

**నవతెలంగాణ-మోపాల్**
మండలంలోని తనకుర్తి గ్రామానికి చెక్ డ్యామ్ మంజూరు చేసినందుకు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ విండో చైర్మన్ సూర్య రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాతనే తనకుర్తి(చిన్న తాడెం) గ్రామానికి మహర్దశ ప్రారంభమైందని అన్నారు. గతంలో డి.శ్రీనివాస్ ఎమ్మెల్యేగా, మంత్రిగా ఉన్న సమయంలోనే ఈ గ్రామాన్ని అభివృద్ధి చేశాడని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే మళ్లీ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ద్వారా తనకుర్తి గ్రామానికి మూడు కోట్ల 57 లక్షల వ్యయంతో చెక్ డ్యామ్ మంజూరు అయిందని, మంజూరు చేసినందుకు భూపతిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ చెక్‌డ్యామ్ వల్ల గ్రామంలో గ్రౌండ్ వాటర్ పెరిగి తాగునీటి, పంట పొలాలకు ఎటువంటి ఇబ్బంది ఉండదని, గ్రామం సస్యశ్యామలంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషన్, విజయ్, సాయికుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మంద కృష్ణకు పద్మశ్రీ అవార్డు పట్ల హర్షం

**నవతెలంగాణ-మాక్లూర్**
కేంద్ర ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి మోడీ, మందకృష్ణ చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి మాట్లాడుతూ సామాజిక న్యాయ పోరాట యోధుడు మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఏబిసిడి వర్గీకరణ సాధించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు సరికెలా పోశెట్టి, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి రమేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షులు భాస్కర్, అధికార ప్రతినిధి రవి, దర్గాల సాయిలు, తెడ్డు శేఖర్, బాబన్న తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ సోదరి కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-రామారెడ్డి

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఐదవ సోదరి చీటీ సకలమ్మ మృతి చెందగా మంగళవారం మాజీ ఎమ్మెల్యేలు కొప్పుల ఈశ్వర్, పుట్ట మధు లతో కలిసి జిల్లా పరిషత్ ఫోర్ లీడర్ నా రెడ్డి మోహన్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు, సోదరుడు చీటీ నరసింహారావు ల కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వీరి వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



పరామర్శిస్తున్న నాయకులు

## రెంజర్ల పాఠశాల విద్యార్థిని ప్రతిభ జాతీయ స్థాయికి ఎంపిక

నవతెలంగాణ-ముప్కాల్

సౌత్ ఇండియా లెవెల్ పుదుచ్చేరిలో జరిగిన 'సైన్స్ ఎగ్జిబిషన్' లో రెంజర్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని అంకిత ఉత్తమ ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైనట్టు ప్రధానోపాధ్యాయులు జక్కుల రవి కుమార్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా గైడ్ లైన్స్ టీచర్ మల్లేష్, విద్యార్థిని అంకితను ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాఠశాల ఆవరణలో అభినందించారు.



విద్యార్థిని అభినందిస్తున్న ప్రధానోపాధ్యాయులు

# కష్టపడి చదివి

# ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

నవతెలంగాణ-కామారెడ్డి

కష్టపడి చదివి ఉన్నత స్థానాలను పొందాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవం, స్పోర్ట్స్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులు కష్టపడి ప్రతీరోజూ చదవాలని, పరీక్షలకు కేవలం 30 రోజుల వ్యవధి మాత్రమే ఉందని తెలిపారు. ఇంటర్మీడియట్ అనంతరం ఉన్నత విద్య కోసం మంచి ఆలోచనలతో కోర్సులను ఎంపిక చేసుకోవాలని, లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా సాగాలని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల్లో ఎంపిక చేసిన విద్యార్థులకు జే.ఈ.ఈ. వంటి పరీక్షలలో సీటు సాధించేందుకు కోచింగ్ తరగతులు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆన్ లైన్ తరగతుల ద్వారా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే కోచింగ్ తరగతులు నిర్వహించుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కోచింగ్ లో హాజరయ్యే అవకాశం కల్పించికోవాలని తెలిపారు. దాతల సహకారంతో కళాశాలకు అవసరమైనవి సమకూర్చుకోవాలని సూచించారు. జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి షేక్ సలాం మాట్లాడుతూ, పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించాలని, కష్టపడి చదవాలని, సమయం వృధా చేయకూడదని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జయకుమారీ మాట్లాడుతూ, తాను ఇదే కళాశాలలో చదువుకున్నానని, ఇదే కళాశాలల్లో ప్రిన్సిపాల్‌గా పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. గత సంవత్సరం వార్షిక పరీక్షలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 45 శాతం, రెండవ సంవత్సరంలో 72 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం 80 శాతం టార్గెట్ గా నిర్ణయించామని తెలిపారు. అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకొని మంచిగా చదవాలని ప్రతీసారి విద్యార్థులకు తెలియజేస్తున్నమని అన్నారు. సమయం వృథా చేయకూడదని తెలిపారు. స్థానిక డాక్టర్లు నగదు ఆర్థిక సహకారం అందించారని తెలిపారు. విద్యార్థులు ప్రదర్శించిన డ్యాన్స్ ను తిలకించారు. క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమెంటోలు కలెక్టర్ అందజేశారు. దాతలను శాలువా, మెమోంటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దాతలు న్యూరో స్పెషలిస్ట్ డాక్టర్ జి.రవీందర్ రెడ్డి, చిన్నపిల్లల వైద్యులు, జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్వింద్ కుమార్‌గౌడ్, డాక్టర్ కృప, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




షేక సలాంను సన్మానిస్తున్న కలెక్టర్

## వ్యక్తి అదృశ్యం



నవతెలంగాణ-ముప్కాల్

ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన కొమ్ముల రవి (41) ఈ నెల 23 ఉదయం భార్యతో డబ్బుల విషయంలో గొడవపడి సాయంత్రం ఇంటి నుండి వెళ్ళిపోయి తిరిగి ఇంటికి రాలేదు. చుట్టుపక్కల వెతికినా బంధుమిత్రుల వద్ద సైతం ఆచూకీ లభించకపోవడంతో ఆయన కుమారుడు కొమ్ముల సృజన్ ఫిర్యాదు చేసినట్టు పోలీసులు తెలిపారు. ఇంటి నుంచి వెళ్లే సమయంలో మెరున్ కలర్ టిషర్ట్, నల్ల రంగు ప్యాంట్ ధరించరన్నారు. కొమ్ముల రవి కుమారుడు కొమ్ముల సృజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రజినీకాంత్ తెలిపారు.

## బడి బయట పిల్లలను బడిలో చేర్పింత

నవతెలంగాణ-తాడ్వాయి

బడి బయట ఉన్న ఒకరిని గుర్తించి బడిలో చేర్పించినట్లు పీఆర్పి, రాధా మంగళవారం తెలిపారు. బడి బయట పిల్లల సర్వేలో భాగంగా నందివాడలో ఒకరిని గుర్తించి జిల్లా పరిషత్ పాఠశాల నందివాడలో చేర్పించినట్లు తెలిపారు. మండల విద్యాశాఖ అధికారి రామస్వామి ఆదేశాల మేరకు సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 31 లోగా సర్వే ముగుస్తుందన్నారు.



## 15 మంది క్రీడాకారుల ఎంపిక




ఎంపికైన ఇంటర్ డిస్టిక్ కబడ్డీ టీంమ్ విద్యార్థులు

నవతెలంగాణ-ముప్కాల్

వచ్చే నెల ఫిబ్రవరి 4వ తేదీన అదిలాబాద్ జిల్లాలో జరిగే సీనియర్ పురుషుల 'ఇంటర్ డిస్టిక్ కబడ్డీ' ఛాంపియన్ షిప్ పోటీలకు మంగళవారం మండల కేంద్రంలోని 'భూదేవి ఇండోర్ స్టేడియం'లో 15 మంది క్రీడాకారులను ఎంపిక చేసినట్టు జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు అంద్యాల లింగయ్య, ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి తెలిపారు. వచ్చే నెల 2, 3వ తేదీల్లో ఎంపికైన క్రీడాకారులకు శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు పల్లికొండ గోపీనాథ్, సీనియర్ కబడ్డీ క్రీడాకారులు కొత్తపల్లి నర్సారెడ్డి, హరీష్, చైతన్య యువజన సంఘం సభ్యులు నాగేందర్, అంజయ్య చింతల నర్సయ్య, ముస్కు శ్రీను పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై దాడులు

నవతెలంగాణ-పెద్దకొడప్‌గల్

మండలంలోని కస్లాబాద్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న పక్కా సమాచారంతో ఎస్ఐ మహేందర్ తన సిబ్బందితో కలసి పేకాట స్థావరం పై దాడి చెయ్యగా పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకొని వారి నుండి 24380 రూపాయలను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. మండలంలోని మారుమూల గ్రామాలలో తమ పోలీస్ సిబ్బంది నిఘా ఉందని ఎక్కడ ఏం జరిగినా తక్షణమే తెలిసిపోతుందని మండలంలోని ఎవరైనా పేకాట స్థావరాలు నిర్వహిస్తే పేకాట ఆడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## నేడు కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని ఎర్రపాడు గ్రామంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే మదనమోహన్‌రావు ప్రారంభిస్తారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జూకంటి వెంకట్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కేంద్రంలో గిట్టుబాటు ధరలతో కొనుగోలు చేస్తారని ఉదయం 12 గంటలకు ప్రారంభోత్సవం చేస్తారని ఈ కార్యక్రమానికి మండల పార్టీ నాయకులు కార్యకర్తలు, రైతులు హాజరుకావాలని ఆయన కోరారు.

## వర్డ్ సంస్థ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు



క్విజ్ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని తాడు బిలోలి, కందకుర్తి జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థులకు వర్డు సంస్థ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులను అందజేసినట్టు వర్డ్ సంస్థ ప్రతినిధి, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రజిత, చంద్రశేఖర్ తెలిపారు. విద్యార్థులకు క్విజ్ పోటీల నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అదే విధంగా కౌమార దశలో వచ్చే మార్పుల గురించి బాలికలకు అవగాహన కల్పించారు. 8, 9, 10,వ తరగతి బాల బాలికలకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, రేఖ, అబ్దుల్ కరీం, ఉపాధ్యాయులు సునీల్, రవీందర్, అనంత స్వామి, విజయలక్ష్మి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కోడిగుడ్లు, రెండు కూరలు అందించలేం

నవతెలంగాణ-కామారెడ్డి

ప్రభుత్వం ఇచ్చే డబ్బులతో కోడిగుడ్లు, రెండు రకాల కూరలు అందించలేమని మధ్యాహ్న భోజన నిర్వాహకుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తోపునూరి చక్రపాణి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, కలెక్టర్ కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన పీఎం పోషణ మినరల్స్ జిల్లాలోని పాఠశాలల్లో రాగి జావా కోసం రాగి జావాపౌడర్, బెల్లం పంపినప్పటికీ విద్యార్థులకు రాగిజావ అందిస్తున్న విద్యార్థులకు మాత్రం ఎలాంటి పారితోషికం ఇవ్వడం లేదని తెలిపారు. ఈ పథకం కోసం తెలంగాణలో 8 కోట్ల రూపాయలు నిల్వ ఉన్నందున నిర్వాకులకు నెలకు వెయ్యి రూపాయలు ఇప్పించాలని కోరుతున్నామన్నారు. మార్కెట్ ధరలకు అనుగుణంగా మేస్ చార్జీలు పెంచాలని, ప్రతి విద్యార్థికి ఒక్కొక్కరికి రూ.25 చొప్పున స్లాబ్ రేట్ చెల్లించడంతోపాటు వంట కార్మికులను ఇష్టం వచ్చినట్టుగా తొలగించకుండా జీవోను విడుదల చేయాలని పేర్కొన్నారు. వంట చేస్తున్న సందర్భంలో జరుగుతున్న ప్రమాదాలకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు పదివేల వేతనం చెల్లించాలని, కోడిగుడ్లు వారానికి మూడుసార్లు పెట్టాలని అధికారులు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. కోడిగుడ్డు ధర మార్కెట్లో రూ.8 ఉందనీ, ప్రభుత్వం ఇచ్చేది రూ.5 కాబట్టి కోడిగుడ్లు అందించలేమని తెలిపారు. మెనూ ప్రకారం పెట్టాలని అధికారులు ఒత్తిడి తీసుకొస్తున్నారు. రెండు కూరలకు చేయాలంటే రూ.25 కావాలి కాబట్టి రెండు కూరలు అందించలేము, వంటగ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సాయిలు, సోఫియా, సంగీత, వెంకటేష్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.



వినతి పత్రం అందజేస్తున్న ఏఐటీయూసి నాయకులు

# యూపీఎస్ పత్రాలను దగ్ధం చేసిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-లింగంపేట/జుక్కల్

మండలంలోని ఐలాపూర్ ఉన్నత ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు యుపిఎస్ పత్రాలను మంగళవారం దగ్ధం చేశారు. ప్రాథమిక, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు భోజన విరామ సమయంలో నేషనల్ మూమెంట్ ఫర్ ఓల్డ్ పెన్షన్ స్కీం పిలుపు మేరకు యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ ప్రతులను దగ్ధం చేసి తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ.. కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం సిపిఎస్, యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ యుపిఎస్ రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీమ్ ఓపిఎస్ పెన్షన్‌ను అమలు చేయాలని నినాదాలు చేశారు. 2004 సెప్టెంబర్ తర్వాత నియాకమైన ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ప్రభుత్వం అమలు చేస్తుందని, ఈ విధానం ఉద్యోగుల పట్ల శాపంగా ఉందని గత 20 సంవత్సరాలు నుండి ఉద్యోగులు ఉద్యమాలు చేస్తున్నారన్నారు. ఇప్పుడు ఆ పెన్షన్స్ స్కీం స్థానంలో యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావించి నోటిఫికేషన్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ రెండు పెన్షన్స్ స్కీములు లోప భూయిష్టంగా, ఉద్యోగుల పాలిట శాపంగా ఉండడం వలన వాటిని రద్దు చేయాలని తెలిపారు.

**జుక్కల్:** మండలంలోని 52 ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఏకీకృత పెన్షన్ విధానం (యుపిఎస్) మండలంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులు నిరసనగా గజిట్ ప్రతులను మంగళవారం తగలబెట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పాత విధానాన్ని కొనసాగించాలని కొత్త విధానాన్ని రద్దు చేయాలన్నారు. కార్యక్రమంలో దోచుపల్లి హెచ్ఎం శంకర్, అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



లింగంపేట: పత్రాలను దగ్ధం చేస్తున్న దృశం



జుక్కల్‌లో..

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలం లోని మద్దికుంట గ్రామానికి చెందిన బొమ్మిడి రఘుపతిరెడ్డి ఇంట్లో సోమవారం రాత్రి విద్యుత్ షాక్ సర్క్యూట్‌తో బట్టలు, మొబైల్, బియ్యంతో పాటు నిత్యవసర సరుకులు కాలిపోయాయి. ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ విషయం తెలుసుకొని బాధిత కుటుంబానికి రూ.5వేలు ఆర్థిక సహాయంతో పాటు బట్టలను బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. దాదాపు రూ.లక్ష 50వేలు ఆస్తి నష్టం జరిగినట్టు స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పెండ్యాల నరసారెడ్డి, బండి ప్రవీణ్, తదితరులు ఉన్నారు.



ఆర్థిక సహాయం అందజేస్తున్న షబ్బీర్ అలీ

## కాంగ్రెస్ హయాంలోనే మండల అభివృద్ధికి అధిక నిధులు

- పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి




మాట్లాడుతున్న పార్టీ మండల అధ్యక్షులు చిన్నారెడ్డి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

కాంగ్రెస్ హయాంలో మండల అభివృద్ధికి అధిక నిధులు కేటాయించడం జరిగిందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ నాయకులందరూ కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండలంలోని అన్ని గ్రామాల వివరాలు తెలియజేస్తూ ఎస్డిఎఫ్ ద్వారా వచ్చిన నిధులను చదివి వినిపించారు. అదేవిధంగా ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా ఎన్ని గ్రామాలకు నిధులు వచ్చాయి. ఎంతెంత వచ్చాయో వివరాలను తెలియజేశారు. నిధులకు సహకరించినటువంటి నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అన్ని గ్రామాల ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## నల్లమట్టి అక్రమ దందాపై కొరడా



నిలిచిన లారీలు, జేసీబీ

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని సిద్దాపూర్ గ్రామంలో అక్రమ మట్టిదంద నిర్వహిస్తున్న ముఠా సభ్యులను మంగళవారం జుక్కల్ ఇరిగేషన్ అధికారి ఏఈ రవిశంకర్ కొరడా ఝులిపించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఏఈ మాట్లాడుతూ గత నాలుగైదు రోజులుగా గుట్టుచప్పుడు కాకుండా ఒక నలుగురు వ్యక్తులు కలిసి ముఠాగా ఏర్పడి పదుల సంఖ్యలో డోజర్ యంత్రాలను ఏర్పాటు చేసుకొని , నలుపయ్య 50 సంఖ్యలో టిప్పర్లను ఏర్పాటు చేసుకొని రాత్రి పగలు లేకుండా సిద్ధపూర్ చెరువు నుండి మహారాష్ట్ర , కర్ణాటక రాష్ట్ర సరిహద్దు గ్రామాలకు తరలిస్తూ క్యాష్ చేసుకుంటున్నారని తెలిపారు. లక్షల రూపాయలు అర్జించేందుకు ఈ ముఠా సభ్యులు గత కొన్ని ఏళ్లుగా మకాం వేసి జుక్కల్ మండలం లోని పలు చెరువులలో మట్టి తవ్వకాలు నిర్వహించేందుకు ముందస్తుగా ప్రణాళికలు రచించి ఎక్కడ మట్టి ఉంటే అక్కడ వీరు వాలిపోతున్నారని, గ్రామస్తుల ఫిర్యాదు మేరకు తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. కాగా యంత్రాలు, టిప్పర్లు వదిలేసి ముఠా సభ్యులు పారిపోయినట్టుతెలిపారు.

## సమాచార హక్కు చట్టం క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-గాంధారి

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం 2025 క్యాలెండర్‌ను తహసీల్దార్ సతీష్‌రెడ్డి మంగ ళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం ప్రతినిధులుగౌస్, అయూబ్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిస గణేష్, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## మోషన్‌పూర్‌లో పశువైద్య శిబిరం

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని మోషన్‌పూర్‌లో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించారు. శిబిరంలో 40 సాధారణ చికిత్సలు, 51 గర్భకోశ వ్యాధుల చికిత్స, 1 కృత్రిమ గర్భాధారణ, 22 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్టు మండల పశు వైద్యాధికారి రామ్ చందర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణ అధికారి డాక్టర్ మజీద్, వీఎస్ఓ శ్రీనివాసరావు, జేవీవో ఆంజనేయులు, గోపాలమిత్ర సూపర్‌వైజర్ కృష్ణ, హారిక, రైతులు రాజిరెడ్డి, రాములు, అనిల్ రెడ్డి, రాజు, భూమయ్య, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్‌యు రాష్ట్ర నాయకునిగా ప్రిన్స్ ఏకగ్రీవ ఎన్నిక

నవతెలంగాణ-ఆర్మూర్

ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన రెండు పిడిఎస్‌యు ఐక్య విలీన సభ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో ప్రాంతంలో విద్యార్థి ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నటువంటి కామ్రేడ్ ప్రిన్స్‌ను రాష్ట్ర స్థాయి ముఖ్య కార్యకర్తలు అందరూ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్స్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ విద్యా రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని, గురుకుల పాఠశాలలు నిత్యం విద్యార్థి మరణాల కేంద్రంగా తయారవుతున్న ఏమాత్రం పట్టించుకోవడంలేదని తెలిపారు. వెంటనే ప్రభుత్వ విద్యను పటిష్టపరిచి పేద విద్యార్థులందరికీ ఉచితమైన నాణ్యమైన విద్యను అందించాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

బిజినెస్

## క్యూ3లో రెట్టింపు లాభాలు




**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (భెల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలను ప్రకటించింది. ఈ భారీ విద్యుత్ పరికరాల తయారీ సంస్థ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 135 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇంతక్రితం ఏడాది ఇదే క్యూ3లో రూ.60.3 కోట్ల లాభాలు నమోదు చేసింది. దీంతో పోల్చితే గడిచిన క్యూ3లో రెట్టింపు పైగా ప్రగతిని కనబర్చింది. సంస్థ రూ.121 కోట్ల లాభాలు ఆర్జించే అవకాశాలున్నాయని బ్లూమ్‌బర్గ్ వేసిన అంచనాలు మించి ప్రగతిని కనబర్చడం విశేషం. క్రితం క్యూ3లో భెల్ రెవెన్యూ 32.2 శాతం పెరిగి రూ.7,277 కోట్లకు చేరిందని ఆ కంపెనీ ఫైలింగ్‌లో తెలిపింది.

### హ్యుందాయ్‌కి డిమాండ్ దెబ్బ

ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ హ్యుందాయ్ ఇండియా 2024-25 డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో 19 శాతం పతనంతో రూ.1,161 కోట్ల నికర లాభాలు నమోదు చేసింది. అంతర్జాతీయ భౌగోళిక ప్రతికూలాంశాలు, డిమాండ్ లేమి ఫలితాలపై ప్రభావం చూశాయి. దిగ్గజ కార్ల తయారీ కంపెనీ 2023-24 ఇదే క్యూ3లో రూ.1,425 కోట్ల నికర లాభాలు సాధించింది. ఇదే సమయంలో రూ.16,875 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ3లో రూ.16,648 కోట్లకు తగ్గింది. ఇదే సమయంలో కంపెనీ అమ్మకాలు 2 శాతం తగ్గి 1,86,408 యూనిట్లకు పడిపోయాయి. మంగళవారం బీఎస్ఈలో హ్యుందాయ్ ఇండియా షేర్ 1.27 శాతం తగ్గి రూ.1,622.75 వద్ద ముగిసింది.

### టీసీఐ లాభాల్లో 27 శాతం వృద్ధి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (టీసీఐ) నికర లాభాలు ఏడాదికేడాదితో పోల్చితే 27 శాతం పెరిగి రూ.102 కోట్లకు చేరాయి. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 14 శాతం వృద్ధితో రూ.1,154 కోట్లుగా నమోదయ్యింది. చమురు ధరలు కొంత దిగిరావడం ఫలితాలకు మద్దతను అందించాయని టిసిఐ మేనేజింగ్ డైరెక్టర్ వినీత్ అగర్వాల్ పేర్కొన్నారు. అదే విధంగా తమ భాగస్వామ్య కంపెనీల నుంచి వచ్చిన డివిడెండ్లు సహాయం చేశాయన్నారు. ఈ నేపథ్యంలో మెరుగైన ఫలితాలు సాధించగలిగామన్నారు.

### బజాజ్ ఆటోకు రూ.2,109 కోట్ల లాభాలు

బజాజ్ ఆటో 2024-25 డిసెంబర్ త్రైమాసికంలో 3 శాతం వృద్ధితో రూ.2,109 కోట్ల నికర లాభాలు సాధించింది. అదే సమయంలో కంపెనీ రెవెన్యూ 6 శాతం పెరిగి రూ.12,807 కోట్లకు చేరింది. గడిచిన క్యూ3లో కంపెనీ అమ్మకాలు 2 శాతం పెరిగి 12.24 లక్షల యూనిట్లుగా చోటు చేసుకున్నాయని వెల్లడించింది. దేశీయ మార్కెట్లు నిరాశపర్చినప్పటికీ ఎగుమతులు మద్దతును అందించాయని ఆ కంపెనీ వెల్లడించింది.

## ఐఎంటిఈఎక్స్ 2025 లో తైవాన్ ఎక్సెలెన్స్

**హైదరాబాద్:** ఆవిష్కరణ మరియు నాణ్యతలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన చిహ్నము అయిన తైవాన్ ఎక్సెలెన్స్ (టిఈ ), యంత్రాల యంత్రాల పనిముట్లు మరియు తయారీ సాంకేతికత కొరకు దక్షిణ మరియు ఆగ్నేయాసియాల ప్రీమియర్ ప్రదర్శన అయి ఐఎంటిఈఎక్స్ 2025 వద్ద శాశ్వత ముద్రను వేయుటకు సిద్ధం అవుతోంది. జనవరి 23 నుండి 29, 2025 వరకు, బెంగళూరు ఇంటర్నేషనల్ ఎగ్జిబిషన్ సెంటర్ (బిఐ ఈసి) లో జరగేలా అనుసూచిక చేయబడిన ఈ ప్రదర్శనలో 13 ప్రముఖ తైవాన్ కంపెనీలు పాల్గొనడముతో, భారతదేశము యొక్క తయారీ రంగాన్ని మార్చటానికి సిద్ధం చేయబడిన 17 కట్టింగ్- ఎడ్జ్ సాంకేతికతలను ప్రదర్శిస్తూ తైవాన్ ఎక్సెలెన్స్ ప్రారంభానికి తయారుగా ఉంది. ఎప్పటినుంచో-ఎదురుచూడబడుతున్న ఈ ప్రారంభము వినూత్న పరిష్కారాలను ప్రదర్శించడం మాత్రమే కాకుండా, భారతదేశపు తయారీ రంగముతో శక్తివంతమైన భాగస్వామ్యాలను నిర్మించుట కొరకు తైవాన్ ఎక్సెలెన్స్ యొక్క నిబద్ధతకు ఒక ప్రమాణముగా నిలుస్తుంది. స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ లోహపు ప్రాసెసింగ్ పరిష్కారాలను ప్రవేశపెట్టడం ద్వారా, తైవాన్ ఎక్సెలెన్స్ భారతీయ తయారీదారులకు ఖచ్చితత్వము, సమర్థత మరియు స్థిరత్వములో రాణించుటకు అవసరమైన పనిముట్లను అందించడం లక్ష్యంగా కలిగి ఉంది. ఇది రెండు దేశాల ఒకరకు ఆవిష్కరణ మరియు అభివృద్ధి యొక్క భవిష్యత్తు వైపుకు ఒక అడుగు. ప్రదర్శన మొదటి రోజున, షెమర్, క్వాసర్, పాల్మరి, సింటెక్ మరియు హివిన్ వంటి ఉత్తమ తైవాన్ బ్రాండ్స్ నుండి ఆధునిక లోహపు ప్రాసెసింగ్ సాంకేతికతలను ఆవిష్కరిస్తూ తైవాన్ ఎక్సెలెన్స్ యొక్క ఉత్పత్తి "ప్రగతిశీల రేపటి కోసం క్రాఫ్టింగ్ ఎక్సెలెన్స్" ప్రారంభ సెషన్ ఉంటుంది. కీలక ఉత్పత్తులలో ఇంటలిజెంట్ 4.0 గ్రైడ్ వే, అండర్ వాటర్ డైరెక్ట్ డ్రైవ్ రోటరీ టేబుల్, మల్టి-ప్రోగ్రాం మిల్-టర్న్, సిఎన్?సి గ్రైండర్ మరియు సిఎన్‌సి మెషీనింగ్ సెంటర్ వంటివి ఉన్నాయి.

## అనిశ్చితిలో అవకాశాలు: మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్


**హైదరాబాద్:** మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ప్రకారం, కొత్త ట్రంప్ పరిపాలన విధానాలు, వాణిజ్యాన్ని ఎదుర్కోవడానికి చైనా తీసుకున్న చర్యలతో సహా అనేక ప్రపంచ మరియు దేశీయ సంఘటనల కారణంగా 2025 ప్రథమార్ధంలో భారతీయ మార్కెట్లు అస్థిరంగానే ఉంటాయని అంచనా. టారిఫ్లు మరియు ఈఎంకరెన్సీలకు దాని సాధ్యమైన చిక్కులు మరియు రాబోయే ఇండియన్ యూనియన్ బడ్జెట్. ఈ సంఘటనలు సమీప కాలంలో అనిశ్చితిని సృష్టించే అవకాశం ఉంది. ఏదేమైనప్పటికీ, ఈ సంఘటనలు వెల్లడి కావడం మరియు మరింత స్పష్టత రావడంతో, సంవత్సరం చివరి భాగంలో మార్కెట్ అస్థిరత తగ్గుతుందని భావిస్తున్నారు. జీడీపీలో ఇటీవలి మందగమనం ఉన్నప్పటికీ, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ దాని స్థూల ఆర్థిక స్థిరత్వం, గణనీయమైన విదేశీ మారక నిల్వలు మరియు నియంత్రిత జంట లోటు కారణంగా భారతదేశ వృద్ధిపై ఆశాజనకంగా ఉం ది. ఇది కూ2 ఎఫ్వై25లో నివేదించబడిన స్వల్ప వృద్ధితో పోలిస్తే జీడీపీ వృద్ధినిమెరుగుపరుస్తుందని అంచనా వేసింది. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఎండి - సిఈఓ ఆశిష్ శంకర్ మాట్లాడుతూ, "ఈక్విటీ ఇన్వెస్ట్మెంట్దారులకు ఆదాయాల పెరుగుదల, మాక్రోలను మెరుగుప రచడం మరియు ఈక్విటీల లోకి దేశీయ ఇన్ఫ్లో ద్వారా నడిచే ఈక్విటీ అనంతర కాలం చాలా లాభదాయ కంగా ఉంది. 2024 సంవత్సరం కూడా భిన్నంగా లేదు. మిడ్ క్యాప్ మరియు స్మాల్ క్యాప్ సెగ్మెంట్ లార్జ్ క్యాప్ల కంటే మెరుగైన పనితీరును కనబరిచింది కొత్త ప్రెసిడెంట్ ప్రమాణ స్వీకారం చేయడంతో దాని వాటా అనిశ్చితి. సంవత్సరాల్లో మంచి పనితీరు కనబరిచిన యుఎస్ మార్కెట్లు కూడా అలసిపో యినట్లు కనిపిస్తున్నాయన్నారు. 25 ఆర్థిక ఏడాది రెండో తృతీయంలో లో స్వల్ప కార్పొరేట్ ఆదాయాలు మరి యు నెమ్మదిగా జిడిపి వృద్ధి తర్వాత, మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ రాబోయే ఆదాయాల సీజన్ మరియు జిడిపి వృద్ధి పథాన్ని నిశితంగా పర్యవేక్షించాలని సిఫార్సు చేస్తోంది. ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మేము ఆశిస్తున్నాము మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని ఆశిస్తున్నాము. దీర్ఘకాలికంగా, ఆర్జన వృద్ధి, స్టాక్ రాబడులు కలుస్తా యి. దీనిని పరిగణనలోకి తీసుకుంటే, చాలా విభా గాలలో ఆదాయ వృద్ధి కంటే స్మాల్ క్యాప్ స్టాక్లు ముందుకు సాగినట్లు కనిపిస్తోంది. మోతీలాల్ ఓస్వాల్ ప్రైవేట్ వెల్త్ ఈ ట్రెండ్ రివర్స్ అవుతుందని మరియు వాల్యుయేషన్ సౌలభ్యం కారణంగా ఈ సంవత్సరం లార్జ్ క్యాప్స్ మెరుగ్గా రాణిస్తాయని అంచనా వేస్తోంది.

## బీఎండబ్ల్యు ఎక్స్ 3 భారతదేశంలో విడుదల

**హైదరాబాద్:** ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఎక్స్3 ఆటో ఎక్స్పో 2025 రెండవ రోజున భారత దేశంలో ప్రారంభించబడింది. స్థానికంగా బీఎండబ్ల్యు గ్రూప్ ప్లాంట్ చెన్నైలో ఉత్పత్తి చేయబడిన ఈ స్పోర్ట్స్ యాక్టివిటీ వెహికల్ దేశంలో పెట్రోల్, డీజిల్ పవర్ట్రెయిన్లలో అందుబాటులో ఉంటుంది. ఆల్-న్యూ బీఎండబ్ల్యు ఎక్స్ 3ని భారతదేశంలోని బీఎండబ్ల్యు డీలర్షిప్లో, బీఎండబ్ల్యు. ఇన్ లో బుక్ చేసుకోవచ్చు. ఏప్రిల్ 2025 నుంచి డెలివరీలు ప్రారంభ మవుతాయని బీఎండబ్ల్యు గ్రూప్ ఇండియా ప్రెసిడెంట్, సీఈఓ విక్రమ్ పవా తెలిపారు. వీటి ధర రూ.75,80,000, రూ. 77,80,000కు లభిస్తాయి.

# మాజీమంత్రి హరీశ్‌రావుకు ఊరట

## అరెస్టు చేయద్దన్న ఉత్తర్వులు పొడిగించిన హైకోర్టు


(ఫైల్)

**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

తన ఫోన్లను ట్యాపింగ్ చేయించారంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్ గౌడ్ చేసిన ఫిర్యాదు ఆధారంగా పంజాగుట్ట పోలీసులు నమోదు చేసిన కేసును కొట్టేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు వేసిన పిటిషన్‌ను మంగళవారం హైకోర్టు విచారించింది. రాజకీయ లబ్ధి పొందడానికే రియల్ ఎస్టేట్ వ్యాపారి చక్రధర్‌గౌడ్ తనపై పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేశారంటూ హరీశ్ వేసిన అఫిడవిట్‌పై వాదనలు వినిపించేందుకు సమయం కావాలని పోలీసులు తరఫున పీపీ కోరారు. దీంతో విచారణ ఫిబ్రవరి 5కి వాయిదా పడింది. తదుపరి విచారణ వరకు పిటిషనర్ హరీశ్‌ను అరెస్టు చేయరాదని జస్టిస్ లక్ష్మణ్ మంగళవారం మధ్యంతర ఆదేశాలిచ్చారు.

**తీర్పు రిజర్వు**

హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ అండ్ మీడియేషన్ సెంటర్ (ఐఏఎంసీ)కి 3.7 ఎకరాల భూమిని కేటాయించడాన్ని సవాల్ చేసిన పిటిషన్‌పై హైకోర్టు తీర్పును వాయిదా వేసింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం రాయదుర్గ్‌లోని సర్వే నంబర్ 83/1 ప్లాట్ నంబర్ 27లోని 3.7 ఎకరాల ప్రభుత్వ భూమిని ఐఏఎంసీకి కేటాయిస్తూ 2021లో వెలువడిన జీవో 126ను కొట్టివేయాలంటూ లాయర్ కె.రఘునాథ్ రావు పిటిషన్ వేశారు. దీనిపై వాదనలు పూర్తి కావడంతో తీర్పు తర్వాత చెబుతామని జస్టిస్ లక్ష్మణ్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ ప్రకటించింది.

**ఆభూమిని అన్యాక్రాంతం కానివొద్దు**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం కొంగరకలాన్‌లో కోట్లాది రూపాయల విలువైన 72 ఎకరాల అటవీ భూమిని అన్యాకాంతం కానివ్వరాదని హైకోర్టు ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఆ భూమిపై ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదంది. వివాదస్పద అంశాలు ఉన్నందున తుది ఉత్తర్వులు వెలువడే వరకు భూమిలో మార్పులు చేయరాదని మధ్యంతర ఆదేశాలను జారీ చేసింది. అటవీ భూమిని డీనోటిఫై చేసి పట్టాలు మంజూరు చేసే అధికారం కలెక్టర్‌కు ఎలా వచ్చిందో చెప్పాలని ఆదేశించింది. నిషేధిత జాబితా నుంచి అటవీ భూమిని తొలగించి పట్టాలు జారీ చేయాలని కలెక్టర్ నిర్ణయం తీసుకునేందుకు అనుసరించిన చట్ట నిబంధనలను సమర్పించాలంది. విచారణను ఫిబ్రవరి 24కు వాయిదా వేస్తూ జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

**ఐఏఎస్‌లకు కోర్టు ధిక్కరణ నోటీసులు**

కొమరం భీం కలెక్టర్ వెంకటేష్, సీసీఎల్ఏ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్‌లకు హైకోర్టు కోర్టుధిక్కరణ నోటీసులు జారీ చేసింది. కాగజ్‌నగర్ మండలం కొసిని గ్రామంలో కొనుగోలు చేసిన భూముల విషయంలో గతేడాది ఇచ్చిన ఉత్తర్వులు అమలు కాలేదంటూ ఆ ప్రాంతానికి చెందిన వ్యక్తి కోర్టు ధిక్కరణ పిటిషన్ వేశారు. మంగళవారం విచారణ చేపట్టిన జస్టిస్ లక్ష్మన్, మీపై కోర్టు దిక్కరణ కింద ఎందుకు చర్యలు తీసుకోరాదో చెప్పాలంటూ నోటీసులు జారీ చేస్తూ విచారణను ఫిబ్రవరి 14కి వాయిదా వేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు

**ఉస్మానియా ఆస్పత్రి తరలింపుపై స్టేకు నిరాకరణ**

ఉస్మానియా ఆస్పత్రి తరలింపు ప్రక్రియను నిలుపుదల చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. ఆస్పత్రి తరలింపును నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వుల జారీకి నిరాకరించింది. రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి వీలుగా ఉస్మానియా ఆస్పత్రిని తరలించాలన్నది ప్రభుత్వ విధాన నిర్ణయమని చెప్పింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలను సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఉస్మానియా ఆస్పత్రి తరలింపు నిర్ణయాన్ని సవాల్ చేస్తూ గౌలిగూడకు చెందిన ఆనంద్‌గౌడ్ వేసిన పిటిషన్‌పై విచారణను ఫిబ్రవరి 18కి వాయిదా వేస్తూ జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు

# బండి సంజయ్‌వి దిగజారుడు మాటలు

## టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్



**నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్**

గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ తన ఉనికి కోసం దిగజారి వ్యాఖ్యలు చేశారని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఖండించారు. ఈ మేరకు ఆయన బుధవారం మీడియాతో మాట్లాడారు. ఎంతో మంది కరసేవకులను కాల్చి చంపిన వారికి అవార్డులిచ్చారని గుర్తుచేశారు. గద్దర్ త్యాగం మరువొద్దని హితవు పలికారు. మావోయిస్టు భావజాలం ఉన్న వారిని బీజేపీలో చేర్చుకున్నారని గుర్తుచేశారు. బండి సంజయ్ మాటల వల్ల పద్మశ్రీ అవార్డుల విలువ తగ్గుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. పద్మశ్రీ అవార్డులకు పార్టీ రంగును పులుము తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గద్దర్‌ను కించపరచడమంటే ప్రతి ఒక్క ఉద్యమకారున్ని కించపరిచినట్టేనన్నారు. గద్దర్ పాడిన పాటతో తెలంగాణ వచ్చిందని గతంలో బీజేపీ నాయకులు మాట్లాడారని గుర్తుచేశారు.

**బండి క్షమాపణ చెప్పాలి : మెట్టు సాయికుమార్**

గద్దర్ విలువ తెలియకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని ఫిషరీస్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ డిమాండ్ చేశారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమకారుల ప్రాణ త్యాగాల విలువ తెలియని బండి సంజయ్ వారిని అవమానించారని విమర్శించారు. పద్మశ్రీ అవార్డులు ఇచ్చేది బీజేపీనా? లేక కేంద్ర ప్రభుత్వమా? అని ఆయన ప్రశ్నించారు. మావోయిస్టులు అనే అర్హత బండి సంజయ్‌కు లేదనీ, బీజేపీలో ఉన్న ఈటల రాజేందర్ భావజాలం మావో యిస్టు భావజాలం కాదా? చెప్పాలన్నారు. ఇలాంటి వారిని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి నోరు అదుపులో పెట్టించాలని సూచించారు. త్వరలోనే బీజేపీకి ప్రజలు బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

**బండి వ్యాఖ్యలు వ్యక్తిగతమా? బీజేపీ అభిప్రాయమా? : రవళిరెడ్డి**

గద్దర్‌కు పద్మశ్రీ అవార్డు ఇవ్వకపోవడానికి మావోయిస్టు భావజాలమున్న వ్యక్తి కావడమే అన్నట్టు కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా? లేక బీజేపీ అభిప్రాయమా? అని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రవళి రెడ్డి ప్రశ్నించారు. బుధవారం హైదరాబాద్ గాంధీభవన్‌లో ఆమె మీడియాతో మాట్లాడారు. మెడకాయ మీద తలకాయ ఉన్న వారెవరూ బండి సంజయ్‌లా మాట్లాడరని విమర్శించారు. కేంద్రమంత్రిగా ఉన్న బండి మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బొడిగే శోభ, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ తదితరుల్లో ఏ భావజాలం ఉందని అధ్యక్షుని హోదాలో నాడు పార్టీలో చేర్చుకున్నారని బండిని ప్రశ్నించారు.

**ఏమైనా నిబంధనలున్నాయా?: సరిత తిరుపతయ్య**

బీజేపీ భావజాలమున్న వారికి, ఆ పార్టీ నేతలకు అవార్డులివ్వాలని ఏమైనా నిబంధనలున్నాయా? అని జెడ్పీ మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇన్‌చార్జి సరిత తిరుపతయ్య ప్రశ్నించారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలను తక్షణమే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. చరిత్రలో గద్దర్ పేరు చిరస్మరణీయమని తెలిపారు.

# భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులు

- ఇద్దరికి తీవ్ర గాయాలు
- నిరసన వ్యక్తం చేసిన భారత్



**న్యూఢిల్లీ :** సముద్ర జలాల్లో చేపల వేట చేపడుతున్న భారత జాలర్లపై శ్రీలంక నేవీ కాల్పులకు పాల్పడింది. ఈ కాల్పుల్లో ఇద్దరు భారత జాలర్లు తీవ్రంగా గాయపడ్డారు. మరో ముగ్గురికి స్వల్ప గాయలయ్యాయి. వీరు ప్రస్తుతం జాఫ్నా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మంగళవారం తెల్లవారు జామున ఈ ఘటన జరిగింది. 13 మంది మత్స్యకారులతో ఉన్న ఫిషింగ్ నౌకపై శ్రీలంక కాల్పులకు దిగింది. నౌకను స్వాధీనం చేసుకుంది. ఈ ఘటనపై భారత్ తీవ్ర వ్యక్తం చేసింది. న్యూఢిల్లీలోని శ్రీలంక తాత్కాలిక హైకమిషనర్‌ను పిలిపించి ఘటనపై ప్రశ్నించినట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.

అలాగే కొలంబోలోని భారత హైకమిషన్ కూడా శ్రీలంక విదేశాంగ మంత్రిత్వ శాఖ వద్ద ఈ ఘటన విషయాన్ని లేవనెత్తినట్లు ప్రకటనలో వెల్లడించింది. భారత జాలర్లకు జాఫ్నాలోని భారత కాన్సులేట్ అధికారులు అన్ని విధాలుగా సహాయాన్ని అందిస్తున్నట్లు తెలిపింది. 'బలాన్ని ఉపయోగించడం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదయోగ్యం కాదు. ఈ విషయంలో రెండు ప్రభుత్వాల మధ్య ఉన్న అవగాహనలను ఖచ్చితంగా పాటించాలి' అని విదేశాంగ శాఖ ప్రకటనలో పేర్కొంది. మరోవైపు ఈ ఘటనపై శ్రీలంక నావికాదళం స్పందిస్తూ భారత జాలర్లు దూకుడుగా ప్రవర్తించారని అందుకే ఈ కాల్పుల ప్రక్రియ చోటు చేసుకుందని తెలిపింది.

# ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారం వ్యాప్తి చేస్తే నేరమే

- కొత్త చట్టాన్ని ఆమోదించిన పాకిస్తాన్
- తప్పుబడుతున్న జర్నలిస్టు సంఘాలు




**ఇస్లామాబాద్ :** ఇకపై ఆన్‌లైన్‌లో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే దాన్ని పాకిస్తాన్ నేరంగా పరిగణించనుంది. ఈ మేరకు మంగళవారం ఒక చట్టాన్ని ఆమోదించింది. ఈ తప్పుడు చర్యకు పాల్పడిన వారికి మూడేళ్ల వరకు జైలు శిక్ష కూడా విధించనున్నారు. కాగా జర్నలిస్టు సంఘాలు ఈ చర్యను తప్పుబడుతున్నాయి. అసమ్మతిని అణచివేసేందుకే ఈ చర్యలు ఉద్దేశించబడాయని విమర్శిస్తున్నారు. తప్పుడు లేదా బూటకపు సమాచారమని నమ్మడానికి కారణం వున్నా లేదా భయాందోళనలు, అశాంతి సృష్టించే కారణంతో ఇలాంటి సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని భావించిన పక్షంలో అటువంటి సమాచారాన్ని ఉద్దేశ్యపూర్వకంగా వ్యాప్తి చేసే వారిని ఈ చట్టం లక్ష్యంగా చేసుకుంటుంది. గత వారం ఈ చట్టాన్ని నేషనల్ అసెంబ్లీ ఆమోదించగా మంగళవారం సెనెట్ ఆమోద ముద్ర వేసింది. కాగా గ్యాలరీలో కూర్చున్న జర్నలిస్టులు నిరసనగా బయటకు వాకౌట్ చేశారు. ఈ చట్టాన్ని ఆమోద ముద్ర వేసే ముందుగా విలేకర్లతో మాట్లాడతామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు మోసం చేసిందని, వెన్నుపోటు పొడిచిందని సీనియర్ జర్నలిస్ట్, పాకిస్తాన్ జర్నలిస్టుల సమాఖ్య సభ్యుడు అసిఫ్ బషీర్ చౌదరి విమర్శించారు. తప్పుడు సమాచారంపై చట్టాన్ని తేవాలని తాము కూడా నిజాయితీగానే కోరుకున్నామన్నారు. అయితే బహిరంగ, పారదర్శక చర్చల ద్వారా అది జరగని పక్షంలో అందుబాటులో వున్న ప్రతి వేదికపైనా తాము దాన్ని సవాలు చేయాల్సి వుంటుందని చెప్పారు. ఇమ్రాన్ ఖాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్ పార్టీ సభ్యుడు, సెనెటర్ అయిన సయ్యద్ షిబ్లి ఫరాజ్ మాట్లాడుతూ, ఈ కొత్త చట్టం అత్యంత అప్రజాస్వామికమైనదని వ్యాఖ్యానించారు. తమకార్యకర్తలపై రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని విమర్శించారు.

# యూసీసీ, వక్ఫ్ బిల్లుపై

## పార్లమెంట్‌దే తుది నిర్ణయం : ఒమర్ అబ్దుల్లా

**జమ్ము :** ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ), వక్ఫ్ (సవరణ)బిల్లుపై పార్లమెంటే తుది నిర్ణయం తీసుకుం టుందని జమ్ముకాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా తెలిపారు. బీజేపీ పాలిత రాష్ట్రం ఉత్తరాఖండ్‌లో సోమవారం నుంచి యూసీసీని అమలు చేయడం, వక్ఫ్ బిలుపై బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ సభ్యు లు ప్రతిపాదించిన అన్ని సవరణలను జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఆమోదించిన నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఈ వ్యాఖ్యలు చేశారు. 'దేశంలో అమలు చేయడం కోసం ఒక చట్టం వచ్చే వరకూ వారు చేయాలనుకున్నది చేయనివ్వండి. చివరికి పార్లమెంట్ దీనిపై నిర్ణయం తీసుకుంటుంది. వ్యక్తులు, రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు కాదు' అని అబ్దుల్లా చెప్పారు. వక్ఫ్ బిల్లుపై పార్లమెంటరీ కమిటీ ఇంకా చర్చలు జరుపుతోందని, ప్రభుత్వం ఏ చట్టాన్ని అమలు చేయడం లేదని అన్నారు.

## బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ పర్యటన షురూ

**హైదరాబాద్:** బ్లెండర్స్ ప్రైడ్ ఫ్యాషన్ టూర్ అత్యంత గొప్ప ఎడిషన్ 'ద వన్ అండ్ వోనీ'ని విడుదల చేసింది. ఈ ఫ్యాషన్ టూర్ 2025 ఎడిషన్ అసాధారణమైనదిగా ఉంటుంది. అంతర్జాతీయ ఫ్యాషన్, మ్యూజిక్, స్వచ్ఛమైన ఆశ్చర్యాన్ని ప్రేరేపించే వినోదంలో గొప్ప ప్రదర్శనలు తెస్తోంది. ఫ్యాషన్ డిజైన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్ సీఐ)తో మరోసారి చేతులు కలిపిన ఫ్యాషన్ టూర్ తమ అందమైన సారాంశాన్ని భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన, భారతదేశంలో అత్యంతగా కోరుకునే స్టైల్ దిగ్గజాలు కొంతమందితో కలిసి సంబరం చేస్తోంది. చండీఘర్, గౌహతి, వైజాగ్ వంటి పట్టణ నగరాలకు తమ ఆకర్షణీయమైన ప్రపంచాన్ని తీసుకువెళ్లనున్నది. ఛండీఘర్లో, జాక్విలిన్ ఫెర్నాండెజ్తో కనికా గోయల్ హాట్ ఫ్యాషన్ మెరుపులు ప్రదర్శించనున్నారు.

## జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా పెవిలియను సందర్శించిన ప్రధాని మోడీ

**హైదరాబాద్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా పెవిలియన్ను సందర్శించారు. డ్రైవ్. ఫ్యూచర్, భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్పో 2025లో, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా డైరెక్టర్ పార్థ్ జిందాల్, జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సీఈఓ ఎమెరిటస్ రాజీవ్ చాబా సగర్వంగా ఎంజీ కొత్త యుగం వాహనాలు, స్థిరమైన చలనశీలత, స్మార్ట్ అధునాతన ఆవిష్కరణలను ప్రదర్శించారు.

## యే కాన్ హై ప్రచారాన్ని ప్రారంభించిన మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్

**హైదరాబాద్:** భారతదేశం విశ్వసనీయ ఆర్థిక సేవల బ్రాండ్లలో ఒకటిగా, మోతీలాల్ ఓస్వాల్ గ్రూప్ చాలా కాలంగా దాని ఖ్యాతిని ఉపయోగించుకోవాలని చూస్తున్న స్కామర్లకు లక్ష్యంగా ఉంది. చురుకైన చర్యలు, మోసపూరిత కార్యకలాపాలను ఎదుర్కోవడానికి అవిశ్రాంతంగా పనిచేస్తున్న రెండు ప్రత్యేక ఏజెన్సీల విస్తరణ ద్వారా, గ్రూప్ 15,000 కంటే ఎక్కువ నకిలీ పోస్టు, వీడియోలు, యాప్లను విజయవంతంగా తొలగించింది. అయినప్పటికీ ముప్పు కొనసాగుతోంది. యే కాన్ హై ప్రచారంలో మూడు చలనచిత్రాలు ఉన్నాయి. ఇందులో స్కామర్లు గ్రూప్ ఛైర్మన్ రామియో అగర్వాల్తో సహామోతీలాల్ ఓస్వాల్ ఉద్యోగులను మోసగించే నిజ జీవిత దృశ్యాలను వర్ణించారు. ఈ నాటకీయ కథనాలు సాధారణ మోసపూరిత వ్యూహాలను వెలుగులోకి తెస్తాయి. అప్రమత్తత ప్రాముఖ్యతను బలపరుస్తాయి. ఈ సందర్భంగా ఎంఓఎఫ్ఎస్ఎల్ వద్ద గ్రూప్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ సందీప్ వాలుంజ్ మాట్లాడుతూ... తాము నకిలీ/మోసం పోస్టను తొలగించడంలో గణనీయమైన పని చేస్తున్నప్పుడు భాగస్వామ్యం చేశారన్నారు. తమ ప్రయత్నాల్లో సంభావ్య బాధితులు కూడా ఎంపిక చేయబడాలని తాము భావించామన్నారు. విజువల్స్ వర్క్ పెట్టు బడిదారులకు స్కామర్ల కార్యనిర్వహణ పద్ధతిని అర్థం చేసుకోవడంలో సహాయపడుతుందన్నారు. అలాంటి ప్రయత్నాలను మరింత మెరుగ్గా ఎదుర్కోవడానికి వారిని సిద్ధం చేస్తుందన్నారు. ఈ ప్రయోజనం కోసం తాము అంతర్గతంగా రూపొందించిన సృజనాత్మక పరికరం స్టింగ్ ఆపరేషన్ అన్నారు.


# అవినీతి నిరసనల నేపథ్యంలో సెర్బియా ప్రధాని రాజీనామా




**బెల్గ్రేడ్ :** సెర్బియా ప్రధాని మిలోస్ వుసెవిక్ మంగళవారం తన పదవికి రాజీనామా చేశారు. నవంబరులో నిర్మాణంలో వున్న కాంక్రీట్ స్లాబ్ కూలిపోయి 15మంది మరణించిన ఘటనపై వారాల తరబడి కొనసాగుతున్న నిరసనల నేపథ్యంలో ఈ రాజీనామా వెలువడింది. నొవి శాడ్ నగరంలో చోటు చేసుకున్న ఈ సంఘటనతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహావేశాలు పెల్లుబికాయి. పెద్ద ఎత్తున అవినీతి వ్యతిరేక నిరసనలు చోటు చేసుకున్నాయి. అధ్యక్షుడు అలెగ్జాండర్ వుసిక్ నియంత పాలన పట్ల ప్రజల్లో అసమ్మతి, అసంతృప్తిలు మరింత పెరిగాయి. సెర్బియాలో ప్రజాస్వామిక స్వేచ్ఛను అణగదొక్కుతున్నారనే ఆరోపణలు వచ్చాయి. సెర్బియాలో ఉద్రిక్తతలు తగ్గించడమే తన రాజీనామా ఉద్దేశమని వుసెవిక్ పత్రికా సమావేశంలో ప్రకటించారు. ఉద్రిక్తతలు, ఆగ్రహావేశాలను తగ్గించుకుని, తిరిగి చర్చలకు రావాలన్నదే తన విజ్ఞప్తి అని ఆయన వ్యాఖ్యానించారు. కాగా ప్రధాని రాజీనామాతో పార్లమెంటరీ ఎన్నికలు త్వరగా జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. సెర్బియా పార్లమెంట్ ఈ రాజీనామాను ఆమోదించాల్సి వుంది. 30రోజుల్లోగా కొత్త ప్రభుత్వాన్ని ఎంపిక చేయాల్సి వుంది లేదా మధ్యంతర ఎన్నిలకు పిలుపివ్వాల్సి వుంటుంది. రాజధాని బెల్గ్రేడ్‌లో సోమవారం వేలాదిమంది యూనివర్శిటీ విద్యార్థులు 24గంటల పాటు రహదారుల దిగ్బంధనం నిర్వహించారు. స్లాబ్ కూలిన ఘటనకు జవాబుదారీ వహించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వంలో విశృంఖలంగా అవినీతి పెచ్చరిల్లడం వల్లనే ఈ ఘటన చోటు చేసుకుందని విమర్శకులు పేర్కొంటున్నారు. నవంబరులో స్లాబ్ కూలిపోయిన ఘటన జరిగినప్పటి నుండి అదే సమయానికి ప్రతి రోజూ 15నిముషాల పాటు విద్యార్థులు దేశవ్యాప్తంగా దిగ్బంధన పాటిస్తున్నారు.

# యమునాలో 'విషం' ఆరోపణలు..

- ఆధారాలు చూపాలని కేజ్రీవాల్‌కు ఈసీ లేఖ




**న్యూఢిల్లీ:** హర్యానాలోని అధికార బీజేపీ యమునా నదిలోకి కావాలనే పారిశ్రామిక వ్యర్థాలను వదులుతోందని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలపై ఎన్నికల సంఘం (ఈసీ) స్పందించింది. ఈ ఆరోపణలకు సంబంధించిన ఆధారాలు చూపించాలని పేర్కొంటూ ఆప్‌కు లేఖ రాసింది. బుధవారం రాత్రి (జనవరి 29) 8 గంటల్లోపు వీటిని అందించాలని డెడ్‌లైన్ విధించింది.హర్యానా నుంచి ఢిల్లీకి ప్రవహిస్తున్న యమునా నదిలో అమోనియం స్థాయిలు ఆరు రెట్లు అధికంగా ఉన్నాయని ఢిల్లీలోని ఆప్ ప్రభుత్వం వాదిస్తోంది. వీటివల్ల నగరవాసులకు ఆరోగ్య సమస్యలు వస్తాయని, ఈ విషయాలన్నీ హర్యానా ప్రభుత్వానికి తెలిసినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే పారిశ్రామిక వ్యర్థాలను డంప్ చేస్తున్నారని ఆరోపిస్తోంది. ఈ క్రమంలో నదిలో విషం కలపడం ద్వారా ప్రజలను హతమార్చాలని హర్యానా చూస్తోందని ఆప్ అధినేత కేజ్రీవాల్ఇటీవల సంచలన ఆరోపణలు చేశారు. మరోవైపు ఢిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ కూడా యమునను కలుషితం చేయడం 'జల ఉగ్రవాదం'గా పేర్కొన్నారు.యమునా వ్యర్థాల వివాదంపై హరియాణా ప్రభుత్వం నుంచి ఎన్నికల సంఘం ఇటీవల వివరణ కోరింది. అమోనియా స్థాయిలపై వాస్తవిక నివేదికను జనవరి 28లోగా అందజేయాలని ఆదేశించింది. తాజాగా ఆప్‌కు లేఖ రాసిన ఈసీ.. ఆరోపణలకు సంబంధించి ఆధారాలు అందించాలని పేర్కొంది. ఇదిలా ఉంటే, ఫిబ్రవరి 5న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 8న ఓట్ల లెక్కింపు జరగనుంది.